నవతెలంగాణ

1

వరంగల్-ములుగు

శనివారం సెప్టెంబర్ 21, 2024

మృతుడి కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-నర్సంపేట

ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన అనపర్తి సంజీవ విద్యుత్‌ఘాతంతో మృతి చెందగా అతని కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. కొద్ది రోజుల క్రితం పంట చేను వద్ద అనపర్తి సంజీవ పనులు చేస్తుండగా వైరు తగిలి విద్యుత్ షాక్ తగిలింది. కుటుంబానికి ఎన్పిడీసీ నష్ట పరిహారంగా రూ.5లక్షలు మంజూరు చేసింది. ఈ మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ చెక్కును అందజేశారు.



వైద్య పరికరాల వివరాల నివేదిక ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎంకు అవసరమైన అత్యాధునితమైన వైద్య పరికరాల వివరాల నివేదికలను అందజేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంజీఎం సూపరిండెంట్ మురళీ, ఆర్ఎంవో మురళీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం సమ్మయ్యతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పలు అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో సిఎస్ఆర్ పనుల కింద వైద్య పరికరాల సరఫరా చేయుటకు పవర్ గ్రీడ్ ముందుకు వచ్చిందని అందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, పవర్గ్రీడ్ జూనియర్ ఇంజినీర్ సీహెచ్ సంపత్ పాల్గొన్నారు.



కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

కీటక జనిత వ్యాధులను నియంత్రించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ మామునూరులో గల పోలీస్ శిక్షణ కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధి గ్రస్తురాలిని పరీక్షించి శుక్రవారం వైద్యపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్, పైరిత్రం స్ప్రే పనులను పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి శిక్షణార్థులకు వైద్య పరీక్షలు చేసి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాలానుగుణంగా సంభవిస్తున్న వ్యాధుల పట్ల అందరూ అప్రమ త్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది సహకారంతో సాయంత్రం వేళ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్, పిటిసి వైద్యాధికారి డాక్టర్ బి సుధీర్, ఇన్చార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెచ్ఈఓ ఖాసీం, హెల్త్ సూపర్వైజర్లు కలీం, శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.



ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇంట్లో ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన చిరుత అనిల్ (30) తన తల్లిదండ్రులు, తోడబుట్టిన అన్న గత కొద్ది సంవత్సరాల క్రితం చనిపోయారు. అప్పటినుండి నా అన్న వారు ఎవరు లేకపోవడంతో మద్యానికి బానిస అయ్యాడు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వివాహం కూడా జరగలేదు. దీంతో అతనికి జీవితంపై విరక్తి కలగడంతో గురువారం రాత్రి ఇంట్లో ఉన్న దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో చెన్నారావుపేట హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి, పోలీస్ కానిస్టేబుల్ క్రాంతికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని నర్సంపేట పోస్టుమార్టంకు తరలించి మృతుడి వదిన చిరుత సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో పాటు అంత్యక్రియలు చేసే ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకొని అంత్యక్రియలను నిర్వహించారు.

మద్యం మత్తులో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ముచింపులతండా గ్రామంలో శుక్రవారం మద్యం మత్తులో ఉరేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సంకోజు లక్ష్మీనారాయణ (55) వడ్రంగి పని చేసుకుంటూ జీవనాన్ని గడిపేవాడు. రెండేండ్లుగా మద్యానికి బానిసై కుటుంబంలో తరచూ గొడవలు పడేవాడని, మద్యం మానేయాలని కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు చెప్పిన విన కుండా కొడుకు రాజేందర్‌ను భార్య పుష్పలీలను కొట్టి తిట్టేవాడని తెలిపారు. శుక్రవారం రోజులాగే మద్యం తాగి ఇంటి ముందు ఉన్న రేకులకు తాడుతో ఉరే సుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య పుష్పలీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్‌బాబు తెలిపారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ లక్ష్మీపురం కాలనిలో డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవళి సహకారంతో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి మాట్లాడుతూ మూడు వందల కుటుం బాలకు ఉచిత వైద్యశిబిరం అందజేశారని అన్నారు. 500మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.


లక్షలు వెచ్చించి..లక్షణంగా మరిచారు...

- పల్లె దవాఖాన కిటికీ అద్దాలు పగలగొట్టిన ఆకతాయిలు

- పట్టించుకోని సంబంధిత అధికారులు

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి గ్రామాల్లో లక్షల రూపాయలు వేచించి పల్లె దవాఖాన భవనాలను నిర్మించారు కానీ వాటిని ప్రారంభించడం మరిచారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని సన్నూరు గ్రామంలో 16 లక్షల రూపాయలకు పైగా డబ్బులను వేచించి పల్లె దవాఖాన భవనాన్ని నిర్మించారు. తాజా మాజీ సర్పంచ్ నల్లమాస సారయ్య తమ గ్రామస్తులకు నాణ్యమైన వైద్యం అందుతుందని భావించి ముందుండి మరి భవనాన్ని నిర్మించారు. కానీ సంబంధిత అధికారులు భవనాన్ని ప్రారంభించకపోవడంతో ఆకతాయిలు కిటికీ అద్దాలను పగలగొట్టారు. మెయింటెనెన్స్ లేకపోవడంతో భవనం గోడలు పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. సొంత భవనం ఉన్నప్పటికీ సన్నూరు గ్రామంలో పల్లె దవాఖాన ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను వీడి పల్లె దవఖానాను ప్రారంభించి ప్రజలకు వైద్యం అందేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం పెట్టేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ తహసీల్దార్ రాజకుమార్‌కు పలు గ్రామాలకు చెందిన గౌడ సంఘం నాయకులు శుక్రవారం వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రమేష్‌గౌడ్, ఉమెందర్ గౌడ్,కక్కెర్ల శరత్ బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమ్మె @ 3వ రోజు

నవతెలంగాణ-వరంగల్

రాజీవ్ ఆరోగ్య మిత్రల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం 3వ రోజు కొనసాగింది. వరంగల్ ఎంజీఎంలో శుక్రవారం తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా అధ్యక్షుడు కె శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమకు డీపీఓ క్యాడర్ కల్పించి జీఓ 60 ప్రకారం వేతనం రూ. 22,750 ట్రస్ట్ ద్వారా చెల్లించాలని కోరారు. రాబోవు పీఆర్సీ కనీస వేతనం రూ.35వేలు పెంచి, టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వారివెంట యూనియన్ కమిటీ సభ్యులు ఉన్నారు.



అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి

నవతెలంగాణ-వరంగల్

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కు చెందిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం వైస్ ఛైర్మెన్, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ వైస్ ఛైర్మన్‌లు ఆగ్గలయ్య గుట్ట ప్రాంతంలో జైన గుట్ట ఆలయ ప్రాంతాన్ని పరిశీలించి ఆలయ ఆవరణ పరిశుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదే శించారు. సరిగమప పార్క్‌తో పాటు పద్మాక్షి ఆలయ ప్రాంతంలో గల అప్రోచ్ రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ బతుకమ్మ పండగ దష్ట్యా బతుకమ్మలను నిమజ్జనం చేయనున్న తరుణంలో కొలనులో పేరుకు పోయిన గుర్రపు డెక్కను తొలగించాలని అధికా రుల్ని ఆదేశించారు. హంటర్‌రోడ్‌లోని డికన్వెన్షన్ ప్రక్కన గల కుడాకు చెందిన ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. భద్రకాళి బండ్‌పై నూతనంగా నిర్మిస్తున్న ఎంట్రెన్స్ లైటింగ్ ఏర్పాటు పనులను డి జోన్‌లో కొనసాగుతున్న పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాల న్నారు. కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను సందర్శించిన క్రమంలో గార్డెన్ ఆవరణ పరిశుభ్రం గా ఉండేలా చూడాలని ఫౌంటెన్ ఏర్పాటుతో పాటు గ్రీనరీ పెంపొందించి ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని అన్నారు.భద్రకాళి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాడ వీధుల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అజిత్‌రెడ్డి ఈఈ భీమ్‌రావు ,ఆలయ ఈ ఓ శేషు భారతి, కుడా ఏఈ సిద్ధార్థ నాయక్, ప్రధాన అర్చకులు శేషు పాల్గొన్నారు.



ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ధాన్యం సేకరించం

జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌కు వినతి

నవతెలంగాణ-ములుగు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సీఎంఆర్ ధాన్యం సేకరణలో జిల్లా నుంచి మిల్లులు ఎవరూ పాల్గొనరని స్పష్టం చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌కు జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెల నుండి రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేసే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం తలపెట్ట బోతుందని, ఇది చాలా సంతోషకరమైన విషయమే అయినప్పటికీ మిల్లర్లతో కనీసం ప్రభుత్వం సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకోవడంతో మిల్లర్లపై తీవ్ర భారం పడనుందని పేర్కొన్నారు. సన్న వడ్లలో నుండి 67శాతం బియ్యం మిల్లిగ్ చేసి ఇవ్వటం అసంభవమని అన్నారు. ఒక క్వింటాకు సగటున 59కిలోలకు మించి బియ్యం రావని, దీంతో తరుగు వస్తుందన్నారు. సన్న వడ్లను మిల్లింగ్ చేస్తే క్వింటాల్‌కు గాను, బియ్యం, నూకలు, పరం, తాలుతో కలిపి 75కిలోలు మాత్రమే వస్తాయన్నారు. పైగా నూకలు సన్నగా ఉండుట వలన మార్కెట్లో ధర తక్కువకు అమ్మాల్సి వస్తుందన్నారు. దీంతో తమపై భారం పడుతుందన్నారు. మిల్లర్లకు కార్పొరేషన్ నుండి, 2017-18 నుండి 2022-23 వరకు సిఎంఆర్ మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు, డ్రైయేజ్, కష్టోడియన్ చార్జీలు రావాల్సి ఉందని తెలిపారు. తదితన సమస్యలతో కూడినవినతి పత్రంలో ఆగస్టు 27న రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమి షనర్‌కు ఏకరువు పెట్టుకున్నామని తెలిపారు. నెల రోజులు కావస్తున్నా, వీటిపై కార్పొరేషన్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే మిల్లర్ల సమస్యలు పరిష్క రించాలని కోరారు. లేకుంటే మిల్లర్లు పూర్తిగా నష్టపోతూ ప్రభుత్వానికి సహకరించలేమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లర్ల అసోసియేషన్ గౌరవ అధక్షులు బాదం ప్రవీణ్, అసోసియేషన్ నాయకులు వాసుదేవరెడ్డి, అరే విజేందర్ పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనీ, ప్రతి శుక్రవారం డ్రై డేను నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య శుక్రవారం ములుగు మండలం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో అబ్బాపూర్ గ్రామంలో జరిగిన వైద్య శిబిరాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, విలేజ్ కార్యదర్శి యాదవ రాజుతో కలిసి డాక్టర్ అప్పయ్య గ్రామంలో పర్యటించి నీటి నిల్వలో ఉన్న దోమల లార్వాను ప్రజలకు చూపించి వీటి నిర్మూలన పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి నిల్వలపై మూతలు పెట్టుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి వారంలో శుక్రవారం రోజు డ్రై డేను నిర్వహించాలని ప్రజలకు తెలిపారు. తరువాత గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో చల్వాయి గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాన్ని సందర్శించి అవుట్ పేషంట్ రోగులకు చేయు చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. దోమలు పెరగకుండా తీసుకునే జాగ్రత్తలపై డ్రై డే ఫ్రైడే ప్రాముఖ్యతలను వివరించారు. అనంతరం పస్రాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అవుట్ పేషెంట్ రోగులను డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య స్వయంగా పరీక్షించి చికిత్సలను అందించారు. రికార్డులను పరిశీలించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. పస్రా ఆరోగ్య కేంద్రం పరిధిలో నీ మొద్దుల గూడెం, వైద్య శిబిరాన్ని సందర్శించి శిబిరం యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు డ్రైడే-ఫ్రైడే ప్రాధా న్యతను, దోమలు పెరగకుండా తీసుకునే జాగ్రత్తలపై అవగాహనను పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సభ్యుల సహకారంతోనే సంఘ అభివృద్ధి

సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి

గోదాం నిర్మాణం కోసం స్థలం ఇవ్వడానికి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి హామీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

సభ్యుల సహకారమే సంఘ అభివద్ధి అని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్య నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 67వ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో సొసైటి సీఈవో చిట్టె రవి వార్షిక మహాసభ నివేదికను చదివి వినిపిస్తుండగా కొంతమంది సభ్యులు లేచి పూర్తిస్థాయి సభ్యులు హాజరు కాకుండా కోరం లేకుండా ఎలా వార్షిక మహాసభను నిర్వ హిస్తారని, వెంటనే సభను వాయిదా వేయాలంటూ నిలదీశారు. దీంతో మరి కొంతమంది సభ్యులు లేచి సభను యధావిధిగా కొనసా గించాలంటూ గొడవకు దిగారు. ఉన్న సభ్యులతోనే సభను కొనసా గించా లంటూ మరికొంతమంది సభ్యులు అన్నారు. సభ్య త్వం ఉన్న రైతులకు కొత్త రుణాలను అందించాలని, చెన్నారావుపేట సొసైటీ ఆవరణలో ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టాలని, చెన్నారావుపేట గోదాం కూడా శిథిలావస్థకు చేరిందని దాని స్థానంలో నూతన గోదామును నిర్మించాలన్నారు. పాత సొసైటీ కార్యాలయం ఆవరణలో మొరం పోసి రైతులు మక్కలు, ధాన్యాన్ని ఆరబోసుకోవడానికి సిసి పనులను చేపట్టాలని రైతు కోరే రమేష్ కోరారు. జల్లి గ్రామానికి చెందిన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి జల్లి గ్రామంలో గోదాం నిర్మాణ పనుల కోసం ప్రభుత్వ స్థలం అనువుగా లేకుంటే గోదాం నిర్మాణానికి ఆరు గుంటల తన స్వంత స్థలాన్ని ఇస్తానని హామీ ఇస్తూ తెల్ల కాగితంపై తన సంతకాన్ని చేశారు. ప్రతి రైతుకు రూ.1 లక్ష చొప్పున రుణాలను అందించాలని కోరారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట సొసైటీలో 9 వేల 626 మంది సభ్యులు ఉన్నారని ప్రతి సభ్యుడు సంఘం అభివద్ధి కోసం పాటుపడాలన్నారు. త్వరలో కొత్త సభ్యులకు కూడా రుణాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ నోడల్ ఆఫీసర్ ఈగ వెంకటేశ్వర్లు, కోపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ యాకూబ్, సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ డైరెక్టర్లు జంగిలి బాబు, జున్నుతుల రమాదేవి, కంచ కోమల, మజ్జిగ రాంబాబు, మంచాల సరిత, మహమ్మద్ బషీర్, బానోతు పూల్ శంకర్, ఎడ్ల మంజుల, గూల్ల కవిత, ఇస్లావత్ గోపి, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు క్రీడా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గ్రామం తురకల సోమారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా కారులకు క్రీడా సామగ్రిని కేకేసి గ్రూప్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే యాకూబ్ పాషా, గ్రామ పార్టీ అధ్యక్షుడు సల్ల శేఖర్, సీనియర్ నాయ కులు పాల్గొన్నారు.

ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బి రెడ్డి సాంబశివ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ అధ్యక్షతన సంస్మరణ సంతాప సభను నిర్వహించారు. సాంబశివ తో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ పాల్గొని మాట్లాడారు. 1974లో ఎస్ఎఫ్ఐ లో చేరిన సీతారాం ఏచూరి జేఎన్యులో చేరి యూనివర్సిటీ సమస్యలపై పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగంధీ ముందు ధైర్యంగా నిలబడి పోరాడిన వ్యక్తిని తెలిపారు. ఏచూరి విద్యార్థి సంఘాల్లో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని తెలిపారు. పార్లమెంటులో హక్కుల కోసం, రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు. దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు. వారి మరణానికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, మండల అధ్యక్షులు ముక్కెర ధనుష్, స్వామి, హేమన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



హై లెవెల్ వంతెన నిర్మించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ గఫూర్

నవతెలంగాణ-ములుగు

ఏజెన్సీ గ్రామాలకు బొగ్గుల వాగుతో కష్టాలు తప్పడం లేదని, బొగ్గుల వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాల్సిందేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ గఫూర్‌పాషా, నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ములుగు మండలం సర్వాపురం గ్రామం నుండి అంకన్నగూడెం గ్రామాల మధ్యలో ఉన్న బొగ్గులవాగు మీద నిర్మించిన బ్రిడ్జిని, వర్షాలకు దంసమైన రోడ్డును, రైతుల పంట పొలాలను వారు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వాపురం, అంకన్నగూడెం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న బొగ్గులవాగుపై రాకపోకల కోసం నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం సరైన విధంగా జరగలేదని ఆరోపించారు. దీంతో అడవిలో వెదురు బొంగులు, పెద్ద చెట్లు వచ్చి లో లెవల్ బ్రిడ్జి ఫిల్లర్లకు తట్టుకుని చుట్టుపక్కల రైతుల పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే హైలెవల్ బ్రిడ్జి నిర్మించి రైతులను నష్టాలపాలుకాకుండా ఆదుకోవాలని కోరారు.



నేడు విద్యుత్ ఉప కేంద్రాల్లో మరమత్తులు

టిజి ఎన్పిడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ పుల్సం నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులు శనివారంఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం11:30 వరకు వివిధ మండలాల్లోని 33/11 కెవి ఉపకేంద్రములలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందనిటిజి ఎన్పిడిసిఎల్ ములుగు డివిజనల్ ఇంజనీర్ పుల్సం నాగేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని కాసిందేవిపేట, పత్తిపల్లి, అబ్బాపూర్, పందికుంట, వెంకటాపూర్, నర్సాపూర్, పసర, గోవిందరావుపేట, తాడ్వాయి, సమ్మక్క సారక్క, ఏటూరునాగారం, ఏటూరు, రాజుపేట, మంగపేట్,వాజేడు, వెంకటాపురం, ధర్మవరం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ సందర్భం విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు తెలిపారు.

మెదడు వాపు వ్యాధితో బాలిక మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం ప్రాంతానికి చెందిన కంకణాల గీతిక(6) మెదడువాపు వ్యాధితోనే మృతి చెందినట్లు రొయ్యూర్ వైద్యాధికారి సుమలత తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురంలో గీతిక ఇంటిని వైద్య బృందం సందర్శించి వైద్యం పొందిన రిపోర్టులు, మృతికి గల కారణాలపై ఆరా తీశారు. గీతిక విషజ్వరంతో మృతి చెంది నట్లు పత్రికల్లో వెళ్లడైంది. కానీ వైద్యులు బాలిక రిపోర్టులను పరిశీలించగా మెదడువాపుతో మృతి చెందినట్లుగా రిపోర్టులలో ఉందన్నారు. జ్వరాలు వచ్చిన వెంటనే వైద్యులు, సిబ్బందిని సంప్రదించి చికిత్సలు పొందాలన్నారు. సొంత వైద్యాలకు పాల్పడొద్దన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటింటా సర్వేలు చేసి లార్వా ఉన్న నిల్వలను తొలగించాలన్నారు. అనంతరం వైద్యులు 80 ఇళ్ల చుట్టూ దోమల నివారణ మందు పిచికారి చేయించారు. ఈ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందుకని స్వీయ రక్షణ, తాగునీటిని వేడి చేసి తాగాలన్నారు. బయట చిరు పదార్థాలను తీసుకోవద్దని సూచనలు చేశారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సింహరావు, ఏఎన్ఎం సమ్మక్క, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

తాడ్వాయి ఎస్సై ననుగంటి శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

రోడ్డుపై ఆటోలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలను ఆటో డ్రైవర్లు, యజమానులు పాటించాలని స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో 107మంది ఆటో డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ ఆటోలకు ముందు, వెనక భాగాన తాడ్వాయి పోలీస్ స్టేషన్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత రెడ్డి మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని సూచించారు.ఆటో డ్రైవర్లకు అందరికీ యూనిఫామ్ తప్పకుండా ఉండాలని,డ్రైవర్ లైసెన్స్ తప్పనిసరి ఉండాలన్నారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఎక్కువమంది ప్రయాణికులతో ప్రయాణం చేయరాదన్నారు. రోడ్డు బాగా లేని స్థలాల్లో నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. సమావేశానికి క్రమశిక్షణతో కొత్తపేట శ్రీరాములు, పుల్లూరు లక్ష్మణ్‌లు యూనిఫామ్‌తో హాజరైనందుకు స్థానిక ఎస్సై గోడ గడియారాలు గిఫ్ట్‌గా అందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ పూజా రమేష్, సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రాధాన్యతనివ్వాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్య తను ఇవ్వాలని బీసీ రాష్ట్ర నాయకుడు పులి రజనీకాంత్ కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండలోని బిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ త్వరలో రాష్ట్రప్రభుత్వం చేపట్టబోయే సర్వేను నిజాయితీగా చేపట్టాలన్నారు. బీసీలను ఆయా వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు కూడా వెలుగులోకి తీసుకువచ్చి అవకాశం ఇవ్వాలన్నారు. కులగణన సర్వేతో విద్య, ఉద్యోగ రంగాలతో పాటు వారు సామాజికంగా, ఆర్థికంగా కూడా బలపడే అవకాశం ఉందన్నారు. కేంద్ర నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బీసీలంతా ఐక్యతగా పని చేసి ఉద్యమంలా కదిలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బుద్ధ వెంకన్న, గుండెకారి రంగారావు, రుద్రారపు రాజు, మహేష్‌గౌడ్, రఘు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జీరో బిల్లులపై దళిత కాలనీవాసులకు అవగాహన

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందజేస్తుందని, జీరో బిల్లులపై మండల కేంద్రంలోని దళిత కాలనీవాసులకు విద్యుత్ అధికారులు అవగాహన కల్పించారు. ఎన్పీడీసీఎల్ ఏడిఏ దేవేందర్‌నాయక్, ఏఈ రాజ్ కుమార్ శుక్రవారం శాయంపేట గ్రామంలోని ఎస్సీ, ఎస్టీకాలనీల్లో ఇంటింటికి తిరిగి జీరో బిల్లులపై అవగాహన కల్పించారు. ఈనెల 30 వరకు ప్రభుత్వం రూ.938లకే విద్యుత్ మీటర్ కేటాయిస్తుందని, విద్యుత్‌మీటర్లు లేని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యుత్ మీటర్ బిగించుకోవాలని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రాయితీని ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ సంతోష్‌బాబు, ఏఎల్ఎం సాగర్, సిబ్బంది అరుణ్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట పోలీస్ స్టేషన్లో ఇటీవల నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై శుక్రవారం పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ విచారణ చేపట్టారు. మండలంలోని పత్తిపాకకు చెందిన దైనంపల్లి మల్లికార్జున్ 2021లో అదే గ్రామానికి చెందిన రైతు వంగ కొమురయ్య నుండి 22 గంటల వ్యవసాయ భూమి కొనుగోలు చేశాడు. అదే గ్రామానికి చెందిన పక్క భూమి రైతులైన చల్లా సాంబరెడ్డి, చల్లా భాస్కర్ రెడ్డిలు మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి హద్దురాళ్లు తొలగించారు. ఈ ఘటనపై మల్లికార్జున్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సంప్రదించగా కమిషన్ ఆదేశాల మేరకు సాంబరెడ్డి, భాస్కర్ రెడ్డిలపై ఎస్సై ప్రమోద్ కుమార్ ఇటీవల ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై శుక్రవారం పరకాల ఏసిపి పత్తిపాకలోని గ్రామపంచాయతీలో సాక్షులను విచారించి వాంగ్మూలాలు తీసుకున్నారు. ఏసీపీ వెంట పరకాల రూరల్ సీఐ పీ.రంజిత్‌రావు, ఎస్సై ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టూడెంట్ డైరీలు బహుకరణ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న 65 మంది విద్యార్థులకు శుక్రవారం స్టూడెంట్ డైరీలను ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సామల వీరేశం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీమత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, సుజాత, ఉమాదేవి, రేణుక, లక్ష్మీబాయి, కుమారస్వామి, కష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

గండ్రను విమర్శించే స్థాయి వారికి లేదు

నవతెలంగాణ-శాయంపేట

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని మైలారం మాజీసర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన గండ్ర సత్యనారాయణరావు మండలానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని, మండలానికి కనీసం బస్సు సౌకర్యం కల్పించలేదని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, మారపల్లి మోహన్, కరణ్ బాబు, వెంకట్, అశోక్ పాల్గొన్నారు.

మహిళలు కంప్యూటర్ శిక్షణ పొందాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మహిళలు కంప్యూటర్ శిక్షణ పొందాలని డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న భారత సుస్థిర పత్తియాజమాన్య పథకం సిబ్బంది బి.రాజేందర్ అన్నారు. మండలంలోని కేశవపూర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ బీసీఐ ప్రాజెక్ట్‌లోని మహిళలకు జీవనోపాదులు పెంపొందించేందుకు తమవంతు సహకారాన్ని అందించడానికి కృషిచేస్తామని తెలిపారు. మహిళలు వారు ఆదాయం పొందడానికి కుట్లు, అల్లికలు, కూరగాయల సాగు, పండ్లమొక్కల పెంపకం, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, బీసీఐ సిబ్బంది మోహన్, రమేష్, చార్టర్డ్ అకౌంటెంట్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చదరంగ పోటీల కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 22న వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో హనుమకొండ టీటీడీలో అండర్-15 చదరంగం ఎంపిక పోటీల కరపత్రాలను హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ఇలాంటి క్రీడాపోటీల నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్వహణ కార్యదర్శి కన్నా మాట్లాడుతూ క్రీడాకారులు తమవెంట చెస్‌బోర్డు, జన ధృవీకరణ పత్రమును తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్బిటర్స్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్ పాల్గొన్నారు మరిన్ని వివరాలకు 9059522986 నెంబర్‌లో సంప్రదించాలన్నారు

క్రీడా దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు సముద్రాల సమ్మయ్య రూ.10వేల విలువైన క్రీడా దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్, చిన్న రాజు, సతీష్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఆరోగ్యం సామాజిక అవగాహన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో కుమార్‌పల్లి న్యూలయోలా హైస్కూల్లో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా వచ్చిన అనితా రెడ్డికి స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మడిపల్లిలో వైద్య శిబిరం

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మెడికల్ అధికారి వెంకటేష్ తెలిపారు. ఇందులో భాగంగా హసన్‌పర్తి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మడిపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 19 మందికి డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎవరికి వ్యాధి నిర్ధారణ కాలేదని మెడికల్ అధికారి వేంకటేష్ తెలిపారు. గ్రామంలో 156 మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, పిహెచ్ఎస్ మెరీనా, సూపర్వైజర్లు లచ్చులు, పద్మమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ఈశ్వరి, సమత, సంతోష్, మోసిన్, ఆశాలు సరిత, సుకన్య, నిర్మల, శోభ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రాజెక్టులను పరిశీలించిన కుడా చైర్మన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నగరంలో కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ అశ్వినితానాజీ వాకడే సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కుడా అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నగరం మౌళిక సదుపాయాలు పర్యాటక ఆకర్షణను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన, చేపడుతున్న పలు కీలక అభివృద్ధి పనులైన పద్మాక్షి దేవాలయం సమీపంలో సాంస్కృతిక వ్యక్తీకరణకు కేంద్రమైన సరిగమ కల్చరల్ పార్క్, భక్తులకు, సందర్శకుల రద్దీని మెరుగుపరచడం కోసం నిర్మించిన పద్మాక్షి ఆలయ లింక్ రోడ్‌ను, భద్రకాళి సరస్సు వద్ద విశ్రాంతి కార్యకలాపాలకు అందమైన నేపథ్యాన్ని అందిస్తూ పర్యాటకులకు కోసం ఏర్పాటు చేసిన భద్రకాళి ప్రొమెనేడ్, సంగీతం ప్రకృతి కలయికతో నగరానికి జీవం పోయడం, కుటుంబ విహారయాత్రలకు ప్రసిద్ధ ప్రదేశంగా నిర్మించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్, భద్రకాళి దేవాలయ మాడవీధులు, రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల ఆలయ పరిసరాలు పరిశీలించారు.

విద్యారంగ సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-శాయంపేట

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ విమర్శించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వెంటనే ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.8 వేల కోట్ల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత మూడేళ్లుగా విద్యార్థులకు ఉపకార వేతనాలు రాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారన్నారు.

ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం తక్షణమే స్పందించి, సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఉద్యమాలు ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి.ఇస్మాయిల్, సిద్ధార్థ, హరి,రాజ్‌కుమార్, సందీప్, అనూష, ప్రవళిక, మానస, ఎండి.ఖలీల్, జి.మహేందర్, ఎండి.అయ్యాన్, ఎస్‌కే.సమీర్, యాసీరిన్,గణేష్, రాజ్‌కుమారి, ఆశ్రిత, విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్‌సర్వేతో ఏఈవోలపై మరో భారం

నవతెలంగాణ-సుబేదారి



డిజిటల్ క్రాప్ సర్వే మరో భారం అని ఏఈవో ల నెత్తిన మరో పిడుగు వేసిందని రాష్ట్ర ఏఈవోల సంఘ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు మూకుమ్మడిగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్‌ని కలిసి డిజిటల్ క్రాప్ సర్వే చేయడంలో ఇబ్బందుల గూర్చి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఈవోలు వ్యవసాయ శాఖ కొత్తగా అమలు చేయబోతున్న డిజిటల్ క్రాప్ సర్వే విషయంలో వున్న సవాళ్ల గూర్చి జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, రైతుబీమా, సీఎంకిసాన్, పంట నమోదు, పంట నష్టం సర్వేలు, పంటకోత ప్రయోగాలు, పంటల కొనుగోలు కేంద్రాలు, రైతు నేస్తం కార్యక్రమాలు, రైతులకు అవగాహన సదస్సులు వంటి అనేక పథకాలను క్షేత్ర స్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో కీలకంగా ఉన్న ఏఈవోల సమస్యలను పరిష్కరించడంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం 5 నుండి 6 రెవెన్యూ గ్రామాలకు ,6,500 ఎకరాల సాగు భూమికి ఒక ఏఈవో మాత్రమే ఉన్నారని 49 రకాల రెగ్యులర్ విధులే కాకుండా ప్రభుత్వం వివిధ శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాల విజయవంతానికి మా సేవల ను అందిస్తూ పనిఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది మానసికంగా ఇబ్బందులకు గురై అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారన్నారు.

వెంటనే ప్రభుత్వం ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున వీఏవోలను నియమించాలని కోరారు. ప్రస్తుతం వున్నా జియోఫెన్సింగ్ 25 మీటర్ ల నుండి 200 మీటర్‌లు ఇవ్వాలని, రెవిన్యూ శాఖ తయారు కాడెస్ ట్రైల్ మ్యాపులు సరిచేయించాలని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అప్పుడే డిజిటల్ క్రాప్ సర్వే చేయడం సాధ్యమవుతుందని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్‌లుగా తయారుకావాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థులు డిజిటల్ ఆలోచనలతో కూడిన మేనేజ్ మెంట్ పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించబడి గ్లోబల్ ప్రొఫెషనల్ గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్ లుగా తయారుకావాలని గ్లోబల్ ట్రైనర్ వేముగంటి రమేష్ అన్నారు.శుక్రవారం వరంగల్ కిట్స్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్- యంబిఎ విభాగము వారు కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) కిట్స్ ఎంబీఏ స్టూడెంట్స్- 'గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్స్ ఆఫ్ టుమారో' అనే అంశంపై ఒకరోజు వర్క్ షాప్ జరిగింది. ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా గ్లోబల్ ట్రైనర్ విజిటింగ్ ప్రొఫెసర్ రమేష్ వేముగంటి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ వేముగంటి మాట్లాడుతూ డిజిటల్ ఆలోచనలతో కూడిన మేనేజ్‌మెంట్ పరిజ్ఞానం, నైపుణ్యాలు, వ్యాపార చతురతతో విద్యార్థులను రేపటి గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్‌లుగా తీర్చిదిద్దడం, మార్చడంఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ కిట్స్ ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి,ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ పి.సురేందర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్‌లు, కిట్స్ వరంగల్ 60 మంది ఎంబీఏ విద్యార్థులు, అధ్యాపకులు, డాక్టర్ రత్నాకర్, సునీత చక్రవర్తి, సారిక, శశాంక్, జైపాల్, త్రివేణి సిబ్బంది పాల్గొన్నారు.

23న భవన నిర్మాణ కార్మికుల ఛలో హైదరాబాద్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భవన కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదని డిమాండ్ చేస్తూ ఈనెల 23న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ భవన కార్మికులు లేబర్ కరపత్రాలతో ప్రచారంచేసి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ ఆగస్టు 27న ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా నిర్వహించిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వమే భవన కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ప్రమాద బీమాను రూ.10 లక్షల కి పెంచాలని, సహజ మరణానికి ఇచ్చే రూ.1.30 లక్షల నుండి రూ.5 లక్షల కు పెంచాలని, మ్యారేజి డెలివరీ స్కీములను, రూ.1 లక్షకు పెంచాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23న హైదరాబాద్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ భవనం అంజయ్య భవనం కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకి వేలాదిగా తరలిరావాలన్నారు. 1996లో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి సాధించిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని, భవన నిర్మాణ కార్మికుల సొమ్మును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచి పెట్టాలని, ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పుతుందని టీ.ఉప్పలయ్య విమర్శించారు. దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల ద్వారా వసూలు అయ్యే సంక్షేమ నిధి రూ.1 లక్షా 12 వేల కోట్లు 2024 ఏప్రిల్ వరకు అసలైతే, అందులో కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు.

రాష్ట్రంలో భవన కార్మికుల సొమ్మును వారికి ఖర్చు చేయకుండా, ఇతర పథకాలకు మళ్లించి ద్రోహం చేసిందని దుయ్యబట్టారు. ఈ విధంగా భవన కార్మికుల సొమ్మును ప్రభుత్వ ఇతర పథకాలకు వాడుకుంటూ ఆ పథకాలనే అమలు చేయలేక, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం వల్ల భవన కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు.కావున ఇప్పటికైనా టెండర్లను రద్దు చేసి భవన కార్మికుల సంక్షేమ పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని, లేనట్లయితే ఈ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ప్రజలలో తీవ్రంగా ఎండగడతామన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భానోతు వెంకన్న, పుల్ల అశోక్, వల్లపు యాకయ్య, మల్లయ్య ఆనందం, మొగిలి చేరాలు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పశువైద్యాధికారి



నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశువైద్యాధికారి లేక పశువుల పెంపకందారులు పడుతున్న ఇబ్బందులపై కథనం 'నవతెలంగాణ'లో ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు డాక్టర్ రజితను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం విధుల్లో చేరారు. గతంలో విధులు నిర్వర్తించిన పశువైద్యాధికారి పదవీవిరమణ చేయగా ఆయన స్థానంలో ఉన్నతాధికారులు ఎవరినీ నియమించక పోవడంతో ప్రజలు, పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా నూతన పశువైద్యాధికారిని జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి చిన్నరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి, గొర్ల కాపరి నల్లబెల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాలు ప్రమాణాలు పాటించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్‌హాలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధశాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్‌ప్లే చేయాలని సూచించారు. ఈ నెల 23 నుండి 28 వరకు జిల్లాలోని ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్, అరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె లలితా దేవి మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, ఎస్‌ప్రవీణ్ కుమార్, ఎం.మౌనిక, డి.నగేష్, ఎర్ర శ్రీకాంత్, జి.సునీత, ఎస్.చైతన్య, మాధవి, విజయ్‌కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-సుబేదారి



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టిశ్యామ్‌ఆధ్వ ర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్, బుట్టి శ్యామ్ మాట్లాడుతూ బీసీ కుల గణన చేపట్టాలి, స్థానికి సంస్థ ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌లు బీసీ కులగణన చేపట్టాలనికోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి పవన్, జిల్లా అధికార ప్రతినిధి బగ్గిరాజకుమార్, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు నాయిని సరస్వతి, జిల్లా కార్యదర్శి ఆకుల విజయ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షురాలు ఇమ్మడి ప్రసన్న, బీసీ నాయకులు బాబు, యాదవ్‌సంఘం నాయకులు భిక్షమైయాయాదవ్, కేయూ అధ్యక్షులు ఆగపాటిరాజకుమార్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల కొరతపై ఎంపీఓకి వినతిపత్రం

నవతెలంగాణ-దామెర



గ్రామపంచాయతీల్లో నిధుల లేమి సమస్యతో చిన్నచిన్న పనులను కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్నామని వెంటనే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల పంచాయతీ అధికారి కె.వి రంగాచారికి పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పనులకు తమ వ్యక్తిగతంగా నిధులను సమకూర్చుకొని పనుల ను చేపట్టాల్సి వస్తుండడంతో తీవ్రమైన ఆర్థిక ఒత్తిడినిఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాబో యే రోజుల్లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హర్షం శీను, పరకాల డివిజన్ అధ్యక్షులు మనోహర్, కార్యదర్శులు వేణుమాధవ్, సరళ, సిరివెన్నెల, కవిత, రజిత, సందీప్ ,మణిదీప్, ధర్మారెడ్డి, రామ్మూర్తి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన చేనేత సొసైటీ ఉపాధ్యక్షులు బాసాని సాంబయ్య, మొరె పాణి అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. శుక్రవారం బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి సందర్శించి సాంబయ్య, పాణి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షులు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, నాయకులు ఉప్పు రాజు, నాగరాజు, శ్రీకాంత్, రాజశేఖర్, నవీన్, చంద్రమౌళి, వీరస్వామి, సుమన్ పాల్గొన్నారు.

అక్కంపేటలో వైద్యశిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని అక్కంపేటలో శుక్రవారం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వైద్యశిబిరం ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో 78 మందికి వైద్య పరీక్షలు చేయగా ఆరుగురికి జ్వరం నిర్ధారణ జరిగింది. బీపీ, షుగర్ బాధితులకు వైద్య పరీక్షలు చేసి తగిన చికిత్స అందించి ముందు పంపిణీ చేసినట్లు డాక్టర్ నరసింహ రావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ఎం సంపత్, ఏఎన్ఎం సరితా, ఆశా వర్కర్లు వసంత, మరీయా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పోషణలోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలి

జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి

నవతెలంగాణ-సుబేదారి



ఆరోగ్య శాఖ వారి సమన్వయంతో జిల్లాలో పిహెచ్‌సి స్థాయి నుండి 0-6 ఏళ్లలోపు పిల్లల పోషణ లోపం గుర్తించి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హనుమకొండ జిల్లాను పోషణ లోపరహిత జిల్లా గా నిర్మించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని డీడబ్ల్యుఓ రాజమణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో డీడబ్ల్యుఓ రాజమణి, డీఎంహెచ్ఓ డాక్టర్ కె.లలితదేవిలు మాట్లాడుతూ జిల్లాలోని 14 మండలాల్లో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతీవారం అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అన్ని వయస్సుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వైద్య శిబిరాలను నిర్వహించి గర్భిణీ, బాలింతలు, కిషోర బాలికలకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

శరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శరణ్య హాస్పటల్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో భీమారం ఆనంద్ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ కే. ప్రశాంత స్త్రీల వైద్య నిపుణులు, డాక్టర్ ఎ.రాజేందర్, డాక్టర్ బీవీ.బివి.రెడ్డి యూరాలజిస్ట్, ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత మాట్లాడుతూ శరణ్య హాస్పిటల్ నయీంనగర్ మూడుచింతల ప్రాంతంలో గత 20 ఏళ్లుగా ఎన్నో సేవలు, నిరుపేద రోగులకు కూడా ఉచితంగా వైద్య అందించడం జరిగింది. ప్రతివారానికి ఒక్కొక్క ప్రాంతంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందన్నా రు.

శుక్రవారం భీమారంలో 100 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించడం జరిగిందన్నారు. డాక్టర్ రాజేందర్, డాక్టర్ బీవీ.రెడ్డి మాట్లాడుతూ మూత్రపిండాల సంబంధిత సమస్యలకు చికిత్స, కిడ్నీలో రాళ్లకు చికిత్స, యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ చికిత్స, మోకాళ్ళ చికిత్సలు పలు రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శరణ్య హాస్పిటల్ పిఆర్ఓ రాజు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీఐ పత్తికి అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు

నవతెలంగాణ-శాయంపేట

రైతులు సాంప్రదాయ జీవ భౌతిక, యాంత్రిక, రసాయన పద్ధతిలో పండించిన బిసిఐ పత్తికి ప్రపంచ మార్కెట్లో గుర్తింపు ఉందని ప్రజ్వల్ ఫార్మర్ కంపెనీ క్షేత్ర సిబ్బంది షేక్ గౌస్ అన్నారు. మండలంలోని రాజుపల్లిలో శుక్రవారం రైతుల క్షేత్ర దినోత్సవాన్ని ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు గ గజ్జెల రాజు, మల్సాని లక్ష్మణరా వు, తిరుపతిరావు, చింతనిప్పుల రమేష్, గడ్డం రమేష్, మాధవరావు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

శనివారం సెప్టెంబర్ 21, 2024

భారీ వర్షానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభం

మరమ్మతులు చేపట్టిన సిబ్బంది

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబటి పెల్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కరెంటు స్తంభం విరిగిపోయింది. దీంతో గ్రామానికి విద్యుత్ అంతరాయం తలెత్తింది. వెంటనే సిబ్బంది స్పందించి నేలకొరిగిన కరెంటు స్తంభాలకు మరమ్మతులు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా చేశారు.



వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధిశాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్స్, గన్నీ బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు. ఈ సంవత్సరంలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అందులో 1.40 వేల మెట్రిక్ టన్నులు



సన్నరకం ధాన్యం, 60 వేల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం 187 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆధారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో జాగ్రత్తలు వహించాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసేలా కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, సహకార అధికారి శైలజ, తూనికలు కొలతల అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ డెలివరి పూర్తి చేయాలి

మిల్లర్లు సీఎంఆర్ డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌర సరఫరాల అధికారులతో సిఎంఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సిఎంఆర్ డెలివరికి ప్రభుత్వం ఈ నెల 30 వ తేదీ వరకు సమయం ఇచ్చిందని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని నిర్ధిత సమయానికి సీఎంఆర్ డెలివరి పూర్తి చేయాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. 100 శాతం సీఎంఆర్ డెలివరి చేయని మిల్లులకు ఖరీఫ్ ధాన్యాన్ని కేటాయించడం జరగదని పేర్కొన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు తప్పనిసరిగా మార్కెటింగ్ లైసెన్సులు పొందాలని అన్నారు. లేదంటే మిల్లులు ట్యాగింగ్ చేయడంలో ఇబ్బందులు వస్తాయని తెలిపారు. పౌర సరఫరాలసంస్థ మేనేజర్ రాములు, పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

మహిళకు అండగా సఖి కేంద్రం

- సఖి కేంద్రం నిర్వహణ అధికారి అక్కపల్లి గాయత్రి

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

మహిళలకు అండగా సఖి కేంద్రం నిలుస్తుందని స్త్రీలను హింసించకుండా, స్త్రీలకు సమాజంలో స్వేచ్ఛనిస్తూ వారి హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ చూసుకుంటూ ఆనందంగా కుటుంబంతో జీవించాలని సఖి కేంద్రం నిర్వహణ అధికారి గాయత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుళ్ శర్మ జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య ఆదేశాల మేరకు శుక్రవారం కాటారం మండల కేంద్రం లోని రైతు వేదికలో జరిగిన మండల సమాఖ్య కార్యక్రమంలో పాల్గొని సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొం



టున్న సమస్యలు, వారిపై జరిగే వేధింపులపై మాట్లాడటం జరిగిందని తెలిపారు. స్త్రీల స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలగకుండా, వారు అన్ని రంగాల్లో రానించేలా కుటుంబ సభ్యులు సహకరించాలని అన్నారు. మహిళలు హింసకు గురైతే 181 టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ, డయల్ 100కు గాని సమాచారం అందించాలన్నారు. విద్యార్థినులు 1098కి కాల్ చేయాలని కోరారు. బాధిత మహిళలకు సఖి కేంద్రం అండగా ఉంటూ కౌన్సెలింగ్ న్యాయ సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతితో పాటు, సఖి కిట్టును అందిస్తుందని తెలిపారు. ఆపదలో ఉన్న మహిళ వెంటనే సఖి టోల్ ఫ్రీ నెంబర్ 8500009433కి సమాచారం ఇవ్వాలన్నారు. సఖి సెంటర్ కి రాలేని పరిస్థితిలో ఉంటే దయ టీం వెళ్లి మహిళని రక్షించి సఖి సెంటర్‌కు తీసుకువచ్చి సమస్య పరిష్కరిస్తుందని తెలిపారు. అడిషనల్ డీఆర్‌డీఓ గోవింద్, ఏపీఎం లవన్ కుమార్, సోషల్ కౌన్సిలర్ మాధవి, మండల సమైఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పారదర్శకంగా రూపొందించాలి

- రాష్ట్ర ఉప ప్రధాన ఎన్నికల అధికారి హరిసింగ్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్దిష్ట గడువులో పూర్తిచేసి ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలని రాష్ట్ర ఉప ప్రధాన ఎన్నికల అధికారి హరిసింగ్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా పరిధిలోని భూపాలపల్లి, చిట్యాల, రేగొండ, శాయంపేట, గన్ పూర్ మండలాల్లో బూత్‌స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరినీ నూతన ఓటర్లుగా నమోదు చేయడం, మరణించిన ఓటరు పేర్లను తొలగించడం ప్రక్రియ యాప్, రిజిస్టర్‌లో నమోదులు పరిశీలించారు. బూత్‌స్థాయి అధికారుల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించి, ఆధార్ కార్డ్, ఫొటోతో సహా ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ఉండాలని సూచించారు. సర్వే చేసిన వివరాలను మొబైల్ యాప్‌లో ఎంట్రీ చేయాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతను నూతన ఓటరుగా నమోదు చేయాలన్నారు. బూత్‌స్థాయి అధికారులు ఇంటింటి సర్వేకు ప్రతి ఇంటికి వస్తున్నారని, నమోదులు, మార్పులు, చేర్పులు, మరణించిన వ్యక్తుల సమాచారం ప్రజలు నిష్పక్షపాతంగా అందించాలన్నారు. భూపాల పల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.





పోలింగ్ కేంద్రాలను పరిశీలన

గణపురం :గణపురం మండలంలోని, చెల్పూర్, కర్కపల్లి పోలింగ్ కేంద్రాలను శుక్రవారం డిప్యూటీ సీఈవో హరి సింగ్. బందం పరిశీలించారు. మండలానికి చెందిన 125 చెల్పూర్ (రామప్ప కాలనీ) 152 కర్కపల్లి పోలింగ్ స్టేషన్‌లను సందర్శించారు. బీఎల్‌ఓల ద్వారా హెచ్‌టుహెచ్ ధృవీకరణ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు బీఎల్‌ఓలకు పలు సూచనలు ఇచ్చారు. పర్యవేక్షకులు మరణాలు, బదిలీలు, దిద్దుబాట్లు మొదలైన వాటిపై వెరిఫికేషన్ చేయడం, కుటుంబాలతో ఇంటరాక్ట్ చేయడం, బ్యాలెన్స్ వెరిఫికేషన్ పెండింగ్‌లు ఈ నెల 26నాటికి పూర్తి కావాలని సూచించారు.

పంచింది 33శాతమే...

- మిగతా లాభాలపై సంజాయిషీ ఇవ్వాలి
- సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



2023- 24 ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థ ఆశించిన లాభాల్లో 33 శాతం పంచగా ప్రభుత్వం, యాజమాన్యం మిగతా లాభాల డబ్బులను ఏం చేస్తుందో కార్మికులకు సంజాయిషీ తెలపాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య డి మాండ్ చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం సింగరేణి గడించిన లాభం 4, 701 కోట్ల రూపాయలు, కార్మికులకు పంచే 33శాతం అనగా రూ. 2,412కోట్లు, మిగతా డబ్బు ఏం చేస్తారని యాజమాన్యాన్ని నిలదీశారు. వరద బాధితుల సహాయార్థం కార్మికుల జీతాలలో రికవరీని వ్యతిరేకించామన్నారు. కార్మికుల స్వచ్ఛందంగా సంత కాల సేకరణ చేసి నిరసన తెలిపామని, సీఐటీయూ కూడా రికవ రీని వ్యతిరేకించిందని గుర్తు చేశారు. ఫలితంగా కంపెనీ ఖజానా నుండి వరద బాధితులకు రూ.10.25 కోట్లు కంపెనీ ఖాతా నుండి భరించటానికి ఒప్పుకు న్నారని అన్నారు. ఇది కార్మికుల విజయంగా భావిస్తున్నట్టు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు గత సంవత్సరమే రూ.5వేలు ఇస్తానని ఐదు సంఘాల ముందు ఒప్పుకొని ఇవ్వలేదన్నారు. కానీ, 2023-24 సంవత్సరానికి రూ.5వేలు ఇవ్వ డాన్ని సింగరేణి ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) హర్షం వ్యక్తం చేస్తు న్న దని తెలిపారు.

కోడిపందాలపై దాడులు.. పలువురు అరెస్టు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని ముకునూర్ గ్రామ శివారులో కోడి పందేలు ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పలిమెల ఎస్సై థామస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సదరు స్థావరలపై ఆకస్మిక దాడులు చేపట్టారు. కోడి పందేలు ఆడుతున్న పలువురిని అరెస్టు చేసి, వారి వాహనాలను సీజ్ చేసామని ఎస్సై తెలిపారు. ఈ దాడులలో సివిల్, టిఎస్ఎస్‌పి కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో...

- నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-గణపురం

మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై రేఖ అశోక్ శుక్రవారం తెలిపారు. 2020 మే 16న బాలికపై అత్యాచార ఘటనలో బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో రేగొండ మండలంలోని పొనగండ్ల గ్రామానికి చెందిన నిందితుడు ఎలబద్రి సురేశ్‌పై అప్పటి ఎస్ఐ రాజన్‌బాబు పోక్సో కేసు నమోదు చేశారు. డీఎస్పీ అవిరినేని సంపత్‌రావు విచారణ పూర్తి చేసి చార్జ్ షీట్ కోర్టులో ఫైల్ చేశారు. కేసు కోర్టు ట్రయల్ సమయంలో డిఎస్‌పి సంపత్ రావు,చిట్యాల సిఐ డి మల్లేశ్, ఎస్ఐ రేఖ అశోక్ ప్రత్యేక చొరవ తీసుకొని సకాలంలో సాక్షులను కోర్టు డ్యూటీ అధికారి శ్వేత ఆధ్వర్యంలో కోర్టులో ప్రవేశపెట్టారున. విచారించిన పోక్సో కేసుల ప్రత్యేక కోర్ట్ జడ్జి సదరు నిందితుడికి శుక్రవారం 20 సంవత్సరాల జైలు శిక్ష రూ.10 వేల జరిమానా విధించారు.



ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు ఎస్‌జిఎఫ్ఐ జిల్లాస్థాయికి ఎంపిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఐ లో జిల్లాస్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ తెలిపారు జిల్లా, గ్రామీణస్థాయి విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 19వ తేదీన మండల స్థాయిలో జరిగిన అండర్ 14 ఖో ఖో, కబడ్డీ అండర్-17 ఖోఖో, కబడ్డీ విభాగాల్లో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు 10 మంది ఎంపిక అయినట్లు తెలిపారు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ఇంతటి ఘనత సాధించడానికి విశిష్ట సేవలు అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఈరల్ల మోహన్, కన్నం రమేష్ ను పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ అభినందించి, విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి,సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలలు గడుస్తున్న విద్యారంగాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎంఎస్ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుర్గం కోటేష,అభి రామ్, తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న 'పోషణ్ అభియాన్'



నవతెలంగాణ-మల్హర్‌రావు

పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్లు అరుణ, జయప్రద, వెంకట నారమ్మ, మనెమ్మ, లక్ష్మీ ధనలక్ష్మి తదితరులు పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడారు తల్లులకు పిల్లల పోషణ, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు .అనంతరం పోషణ మాంసంపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఆయాలు, పాల్గొన్నారు.

యువత భాగస్వాములు కావాలి : ప్రిన్సిపాల్

నవతెలంగాణ-మహదేవపూర్

భారతదేశంలో చారిత్రక సంపదకు కొదవలేదని పర్యాటక రంగంలో యు వతను భాగస్వాములు చేయాలని మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళా శాలలో ఏర్పాటుచేసిన యువ టూరిజం అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో చాలా దేశాలు కేవలం పర్యాటక రంగాన్ని ప్రోత్సహించుట ద్వారానే అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మలేషియా సింగపూర్, మాల్దీవుల వంటి దేశాలు ఆర్థిక పురోభివద్ధిని సాధిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో గోల్కొండ పాలకులు, శాతవాహనులు, కాకతీయుల కాలం నాటి అనేక కట్టడాలు ఉన్నాయని అన్నారు. రామప్ప, దేవాలయం, వేయి స్తంభాల గుడి వరంగల్ కోట ఉందన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వర ముక్తేశ్వర టెంపుల్, పాండవుల,గుట్ట ప్రతాపగిరి కోట, నైనాగుళ్ళు, వెలుగులోనికి రాని చారిత్రక ప్రాధాన్యత కలిగిన కట్టడాలు అనేకం ఉన్నాయని వివరించారు. మరుగున పడిన చారిత్రక అంశాలను వెలుగులోకి తీసుకురావడానికి యువ టూరిజం క్లబ్ కృషి చేస్తున్నదని అన్నారు. తద్వారా యువతకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కలిగి స్వయంఉపాధితోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ టూరిజం కో-ఆర్డినేటర్ డాక్టర్ డి, శ్రీనివాస్ తో పాటు విద్యార్థులు రతీష్, శ్రీనివాస్, శ్రీనాథ్, లక్ష్మణ్, చౌదరి అంజి మొదలగు వారు పాల్గొన్నారు.

గండ్ర సమ్మారావ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో గండ్ర సమ్మారావ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో ముందుగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతీ ఆరు నెలలకు ఒకసారి తమ ఆరోగ్య స్థితిగతులపై టెస్టులు నిర్వహించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గ్రామంలో సుమారు300 మందికి పైగా కంటి పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో మెరిసిన 'సన్ వ్యాలీ' విద్యార్థులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా,గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల స్థాయిలో జరిగిన అండర్ 14 ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్ అండర్ 17 ఖో ఖో, కబడ్డీ విభాగాలలో భూపాలపల్లి జిల్లా కేంద్రం పుల్లూరి రామయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హైస్కూల్ విద్యార్థులు 17మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్ ప్రిన్సిపల్ మీనం సతీష్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం




నవతెలంగాణ-గణపురం

హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ కింగ్ కోటి హాల్‌లో రాష్ట్రస్థాయి సినీ సంగీత విభావరి పోటీలు నిర్వహించారు. మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి రాజుగౌడ్, మేడిపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఇద్దరికీ ఉత్తమ గాయకులుగా ఇందిరా అవార్డు లభజంచింది. హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. శుక్రవారం వారిని లక్ష్మారెడ్డిపల్లి గ్రామస్తులు ఘనంగా సత్కరించి రూ.5,116 ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేసే కార్యక్రమంలో తమకు అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మొలుగురి రాజు,గడ్డం పున్నం చందర్, వీరమల్ల వీరారెడ్డి, ఒద్దుల శ్రీకాంత్ రెడ్డి, కూచన రవీందర్, సాదు స్వప్న-చంద్రయ్య, సరోజన-సారయ్య, సుశీలగౌడ్, మామిడాల విజయ్, బాలు, వినోద్, మేడిపల్లి సతీష్‌గౌడ్, ఓంకార్‌గౌడ్, ఓంకార్‌గౌడ్, మేడిపల్లి శ్యాంసుందర్‌గౌడ్, ఓరుగంటి కుమార్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు ఎన్‌సీసీ...

కల్నల్ సెంథిల్ రామాదురై



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఎన్‌సీసీ ఉపయోగపడుతుందని పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ కమాండిగ్ సెంథిల్ రామాదురై అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌సిసి యూనిట్‌ను సందర్శించి రిజిస్టర్‌లు, రికార్డులను తనిఖీ చేశారు. ఎన్‌సీసీ శిక్షణకు కావాల్సిన మౌలిక సదుపాయాలు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులను ఎన్సిసి అధికారి రాజయ్యను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రెండు సంవత్సరాలలో శిక్షణ తదితర అంశాలు, సర్టిఫికెట్ ఉపయోగంపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎన్సిసి విద్యార్థులు కలిసి కమాండింగ్ ఆఫీసర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, రాజు, కుమారస్వామి, ప్రవీణ్, లలిత, పద్మ విజయ భాస్కర్, శ్రీకళ, చందర్, స్పందన, అటెండర్ మజార్, బెటాలియన్ అధికారి ప్రేమ్ శంకర్ సౌరస్య పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ బాలికల క్రీడా మైదా నంలో ఎస్‌జిఎఫ్ఐ మండల చైర్మన్, మండల విద్యాధికారి దేవా నాయక్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ జి పూర్ణిమ ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా పోటీలు అండర్ 14, 17 బాల బాలికల విభాగంలో నిర్వ హించారు. విజేతలుగా నిలిచిన జట్లకు మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు సహా యంతో మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ఎస్‌జిఎఫ్ఐ మండల కన్వీనర్ పూర్ణిమ మాట్లా డుతూ క్రీడలు మానసికోల్లాసానికి, శరీర దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. క్రీడలలో రాణించినట్లయితే బంగారు భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ఎస్‌జిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిరంగి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను సాధించి జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరిత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి సరావత్ సుల్తానా , పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, ఎల్కటి శరత్, నాగేశ్వరరావు, డీటీఎఫ్ మండల బాధ్యులు మడక మధు, సారంగపాణి, వ్యాయామ ఉపాధ్యా యులు, ఎస్‌జిఎఫ్ఐ కాటారం మండల కన్వీనర్ జి విజయలక్ష్మి, కార్తీక్, సులోచన, రాంబాబు, అజయ్ మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పాలకుర్తి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌హెచ్‌సి మౌనిక సూచించారు. మండల వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో గల శాతాపురంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మహేష్, ఏఎన్ఎం సునంద తో కలిసి మౌనిక మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను నివారించేందుకు నీటి నిలువలను తొలగించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. వేడి చేసిన నీటిని త్రాగాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కంజర్ల మంజుల,పసులాది సుమలత గ్రామస్తులుపాల్గొన్నారు.

నీటి నిల్వలను తొలగించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-పాలకుర్తి



సీజనల్ వ్యాధులను నివారించేందుకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేందుకు ఇండ్లలో నీటి నిలువలను తొలగించాలని ఎంపీడీవో రాములు సూచించారు. శుక్రవారం డ్రైడేను పురస్కరించుకొని పాలకుర్తిలో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఇండ్లలో నీటి నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి నిలువ గుంతల్లో దోమల నివారణకు కాచిన ఆయిల్‌ను చల్లాలన్నారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని ఆదేశించారు. పరిశుభ్రతను పాటించినపుడే సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, ఏఎన్ఎం స్రవంతి లతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్యాస్ వినియోగం పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ వరంగల్ -2 రీజియన్ పథ్వీరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిద్ధార్థ విద్యాలయం ఆవరణలో ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ అధ్యక్షతన ఎల్‌పిజి సురక్ష, భద్రత నియమాలపై సమావేశం జరిగింది. ఇందులో భాగంగా సిలిండర్ నిల్వ ఉంచు జాగ్రత్తలు, నియమాలు, సూచనలు వివరించారు. ఈ సమావేశంలో షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు బుర్ర కుమార్, స్థానిక మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు

నవతెలంగాణ-జఫర్‌గడ్



రాజకీయంగా ఎదుర్కోలేకనే నాపై అక్రమ కేసులు పెడుతున్నారని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి పెంతల రాజకుమార్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్ లోవిలేకరులతో మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక తనపై కక్షపూరితంగా తిమ్మాపూర్‌కు చెందిన బక్కం కరుణాకర్ అక్రమ కేసుపెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ఎలాంటి సంబంధంలేని విషయంలో నాపై ఆరోపణలు చేస్తే కేసు నమోదుచేయడం దారుణమన్నారు. పోలీసు అధికారులు విచారణ చేపట్టకుండానే తనపై కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసుపై పూర్తి విచారణ చేపట్టి సంబంధిత దోషులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను విచారించి నిజా నిజాలు తెలుసుకోవాలని అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేకనే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మైనర్ పిల్లలను అడ్డుపెట్టుకొని, చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా విచారణ చేపట్టి నిజానిజాలు తెలియజేయాలని లేనిపక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



గ్రామాల్లో ఓటరు జాబితాలో అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరించాలని ఎంపిడివో జలంధర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాపై అభ్యంతరాల దరఖాస్తులు గ్రామాల్లోనే స్వీకరించాలని, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని, గ్రామాలు అన్ని స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జరిగేలా, గ్రామాల్లోని సమస్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపీవో రఘురామక్రిష్ణ, కార్యాలయ సిబ్బంది, పం.కా కార్యదర్శి లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్లలో అనారోగ్యంతో కన్నుబోయిన ప్రభాకర్ గురువారం రాత్రి మరణించగా భౌతికకాయానికి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో బత్తిని అశోక్ కుమార్‌గౌడ్, దామేరా నాగరాజు, కోయ్యడ రామచంద్రం, మారబోయిన ఉప్పలయ్య, నర్సింగ రమేష్, తుపాకుల వేంకటేష్, దికొండ రాజు, కుర్రేముల లక్ష్మినారాయణ, కొత్తకొండ గంగాధర్, నర్సింగ కిరణ్, కడకంచి గట్టయ్య, తుపాకుల రామాచారి, పెరబోయిన స్వామి, కుర్రేముల ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ త్రిసభ్య కమిటీలో డాక్టర్ టీ.రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్రంలో దిగజారిన వైద్య ఆరోగ్య పరిస్థితులపైన త్రిసభ్య కమిటీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించిన నేపథ్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు ప్రాధాన్యత కల్పించారు. డాక్టర్ రాజయ్య అధ్యక్షతన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌లతో త్రిసభ్య కమిటీని నియమించారు. హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రులను సందర్శించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కమిటీకి మాజీ మంత్రి కేటీఆర్ సూచించినట్లు రాజయ్య శుక్రవారం పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

22న నూతన నటీనటుల ఎంపిక

నవతెలంగాణ-జనగామ

షార్ట్‌ఫిల్మ్‌లో నటించుటకు ఆసక్తి కలిగి ఉన్న వారిని ఈనెల 22న జనగామలో ఎంపిక చేస్తామని కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ జనగామ ముఖ్య కార్యనిర్వాహకులు జి.కృష్ణ తెలిపారు. శుక్రవారంఆయన విలేకరులతో మాట్లాడుతూ నటించాలనే కోరిక కలిగి ఉన్నవారికి, యూట్యూబ్ షార్ట్ ఫిలింలో యాక్ట్ చేయాలనే ఆశతో ఉన్నవారికి సీసీసీ జనగామ ఆధ్వర్యంలో రూపొందించే షార్ట్‌ఫిల్మ్‌లో అవకాశం కల్పిస్తామని, నూతన రచయితలు, కవులకు ఆహ్వానం పలికారు. స్థానికంగా ఉన్న ప్రతిభావంతులైన నటులు, రచయితలు, కవులను ప్రోత్సాహించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు జనగామలోని నెహ్రూ పార్క్ వద్దగల బ్రిడ్జ్ కింద ఉన్న సిపిఐ కార్యాలయం వద్ద ఎంపికచేస్తామని, మరిన్నివివరాలకు అయిలా సోమనర్సింహచారి 98484 80442, లగిశెట్టి ప్రభాకర్ 94417 00316, పెట్లోజు సోమేశ్వరాచారి 9948989778 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-సర్వేట్ట



హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల నుండి ఇటీవల బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు హెచ్ఎం దూడల రమేష్ అధ్యక్షత ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్ఎం సామల కమల హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గొట్టం రాజశ్రీ, కొలిపాక సమ్మయ్య ,కందుల నరహరిలు పాఠశాలకు ఎనలేని సేవలు అందించారని వారి సేవలను కొనియాడి వారిని శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు స్టేషనరీ స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి.ఆశలత ఉపాధ్యాయులు పి. విద్యావతి,పి.లలిత అంగన్వాడీ టీచర్స్ మమత, సంధ్యారాణి ఆయాలు అనిత, స్వప్న ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆర్థిక పరిస్థితులపై ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల పరిధిలోని గ్రామాల్లో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఇప్పటికే చేసిన పనులకు బిల్లు రావడంలే దని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పలు సమస్యలపై ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంపిఓ రఘురామకృష్ణలకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్ర మాలు, గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కారించాలంటే గ్రామాల్లో ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి రావల్సిన బడ్జెట్ రాకపోవడంతో కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులుగా తాము తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నామని గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేకపోతున్నామని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సీతారాం నాయక్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ వెల్ఫేర్‌బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

- **బీఎన్‌కేఎస్ రాష్ట్ర గౌరవఅధ్యక్షులు వంగూరి రాములు**



నవతెలంగాణ-జనగామ

భవననిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను బీమీ కంపెనీలకు ఇవ్వద్దు అని ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వానబాషా షేక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంగూరి రాములు మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికసంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలని చూస్తుందన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమంకోసమే ఖర్చు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు.

భవన నిర్మాణ కార్మికులంతా వెల్ఫేర్ బోర్డు రక్షణకోసం ఐక్యంగా అన్ని సంఘాలు తమ జెండాలను పక్కనపెట్టి నిర్మాణరంగ కార్మికుల హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రమాద బీమా రూ 6,30,000లు, సహజ మరణానికి రూ. 1.30 లక్షలు, వివాహ పరిస్థితి కానుక రూ.30వేలు చొప్పున సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకాలు భవన నిర్మాణ కార్మికులకు కొంతమేర రక్షణగా ఉన్నాయన్నారు. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తమిళనాడు, కేరళ వంటి ఇతర రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్న పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్, సొంత గృహవసతి వం టి పథకాలను అందజేస్తున్నాయన్నారు. కానీ బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులందరికీ అందజేయడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన లక్ష మోటార్స్ స్కీమును కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు.

ప్రమాద బీమా రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలకు,దహన సంస్కారాలకు, పెళ్లికానుకలు పెంచాలన్నారు.భవనిర్మాణ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున కార్మికులందరిని ఐక్యం చేసి పోరాటాలకు రూపకల్పన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చిట్యాల సోమన్న, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, జిల్లా కమిటీ సభ్యులు గంగరబోయిన మల్లేష్‌రాజ్, పాము కృష్ణమూర్తి, మేడ నరసింహులు, రాములు, యాదగిరి, కృష్ణ, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని పలు పాఠశాలలను విద్యార్థి నాయకుల తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం లవకుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అనేక పాఠశాలల్లో మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం, మెనూ ప్రకారం అందించాలని అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడాలని అన్నారు. మన ఊరు మన బడిలో చేపట్టిన అభివద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్నపనులను పూర్తిచేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని క్రీడా



ప్రాంగణాల పేరిట పాఠశాలల ఆవరణలో నాటిన మొక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే విద్యార్థులపక్షాన నిలిచి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొడుగు రమేష్, రొయ్యల మహేష్, బాసగర్ల అక్షిత్, సుద్దాల లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో రక్తహీనత దూరం : సీడీపీవో







నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వ్యక్తిగత పరిశుభ్రతతో రక్తహీనతకు విద్యార్థులు దూరం అవ్వొచ్చని స్త్రీ, శిశు సమగ్ర అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు సెక్టార్ సూపర్ వైజర్ దివ్య అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం పోషణ మహాప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పోషకాహార లోపం, రక్తహీనత, పోషకాహార లోపం లేని సమాజంగా విద్యార్థులను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కేజీబీవి ప్రత్యేకాధికారి రజిత, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్ బి.రజిత, తిరుపతమ్మ, ఆశా కార్యకర్త రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : ఎదిగే కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్స్ అనిత,సుజాత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలిక గురుకుల విద్యాలయంలో కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సూపర్వైజర్లు హాజరై మాట్లాడుతూ ముఖ్యంగా కిశోర బాలికలు ఆహారంలో పల్లి పట్టీలు, మునిగి ఆకు, నువ్వుండలు, క్యారెట్, బీట్రూట్ లాంటి ఎక్కువగా తినాలని కిశోర బాలికలసి సూచించారు. విధిగా ఆకుకూరలు పండ్లు,కూరగాయలు, పిండి వంటలు ఎక్కువగా తినాలి అన్నారు. జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రాజ కళ, అమత, సోమలక్ష్మి, ఉమా, నాగమణి, రాజేశ్వరి, జగదీశ్వరి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఎల్బిటిసి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసాన్ని పోషణ మాసంగా పిలుస్తారని ఏసిడిపిఓ అన్నారు. అందులో భాగంగానే శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అవమాన బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారాల గురించి వివరించారు. ముఖ్యంగా కౌమార బాలికలు కార్బోహైడ్రేట్స్ , ప్రోటీన్లు, విటమిన్స్ మినరల్స్ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. వారి ప్రొటెక్షన్ కొరకు 1098,181 ల గురించి వివరించారు.ముఖ్యంగా కౌమార బాలికలకు ధైర్యం ఎంతో అవసరమని ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భారతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మనోహర,అంగన్వాడీ టీచర్ లు , కవిత, వనజ, జ్యోతి, లక్ష్మి, భాగ్య తదితరులు ఉన్నారు.

డీఎంజేపి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఉప్పలంచి నరేందర్, పాలమాకుల జితేందర్

నవతెలంగాణ-జనగామ



డిజిటల్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ (డీఎంజేపి) జనగామ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పాలమాకుల జితేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ సమావేశంలో నరేందర్‌తో పాటు 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా బత్తిని అశోక్, దీకొండహరీశ్, కోశాధికారిగా గుడికందుల కష్ణ, సహాయ కార్యదర్శులుగా జేరిపోతుల ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా చిటుకుల అంజయ్య, గుండా రాజు, ప్యాట రాజు, గండి ప్రవీణ్‌కుమార్, చెల్లోజు నవీన్‌చారి, ఎక్కలదేవి ఓంకార్, ఎండీ.అఫ్రోజ్ ఎన్నికయ్యారు. అసోసియేషన్‌కు గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు మాదంశెట్టి శివకుమార్, కొండా శ్రీనివాస్, శీల కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం మీడియా రంగంలో డిజిటల్ మీడియా దూసుకుపోతోందన్నారు. ఏ చిన్న ఘటన జరిగినా, ఏ సమాచారం అయినా డిజిటల్ మీడియా ద్వారానే ప్రజలకు ముందుగా చేరుతోందన్నారు. ఈ తరుణం ప్రధాన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు కూడా డిజిటల్ వైపు అడుగులు వేస్తున్నాయన్నారు. రాష్ట్రం దాదాపు అన్ని మీడియా సంస్థలు డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి వచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో డిజిటల్ మీడియా హవా మరింత పెరుతుందన్నారు. ప్రభుత్వాలు కూడా డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇక అసోసియేషన్ సభ్యులు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని నరేందర్ పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు డిజిటల్ మీడియా జర్నలిస్టులు బి.విష్ణు, బక్క రవి, బి.సంపత్, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పురుషోత్తంరెడ్డి, రామవరం చెందిన డుంబాల లక్ష్మణ్ జి మతి చెందగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాలకు టిఆర్ఎస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అధైర్య పడాల్సిన పనిలేదని వారికి ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామోజీ, మార్కెట్ మాజీ చైర్మన్ రాము, వెంకటేశ్వరరావు, రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ మేటి సోమరాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన జిలకర శ్రీనివాస్ అనారోగ్యంతో మతి చెందడంతో శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని ఇటీవలే మతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. మతుల కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రేషన్‌షాప్‌ల ముందు స్టాక్‌బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి



రేషన్ షాపుల ముందు రేషన్ డీలర్లు సరుకుల నిల్వ బోర్డులను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ శ్రీనివాస్ డీలర్లను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో గలఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రేషన్ షాప్ ముందు నిల్వ సరుకుల బోర్డుతో పాటు ధరల పట్టికను ఏర్పాటు సూచించారు. నిలువ బోర్డులు లేకుండే చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యంతో పాటు సరుకుల పంపిణీలో పారదర్శకంగా వ్యవహరించాలని డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేష్, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు బానోతు చత్రు నాయక్, డీలర్ల సంక్షేమ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కమ్మగాని రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బొగ్గారపు వెంకటేశ్వర్లు, బోనగిరి నారాయణ, మధుసూదన్, పార్వతి, కొడిశాల శోభారాణి బాబు, సోమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బమ్మెర జాబితా నుండి ఎల్లమ్మగడ్డ ఓటర్లను తొలగించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

బమ్మెర గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా నుండి ఎల్లమ్మ గడ్డ తండా వాసులను ఓటర్లను తొలగించాలని బమ్మెర గ్రామస్తులు శుక్రవారం తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, వైస్ ఎంపీపీ ధారా శారద శంకరయ్య, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్యలు మాట్లాడుతూ 2018లో నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం బొమ్మెర శివారులో గల ఎల్లమ్మ గడ్డ తండాను అయ్యంగారి పల్లి గ్రామపంచాయతీలోకి మార్చిందని తెలిపారు. ఓటర్ల చేర్పులు మార్పుల కార్యక్రమంలో ఎల్లమ్మ గడ్డ తండా వాసులు తమ ఓట్లను బమ్మెర గ్రామపంచాయతీలోకి మార్చుకున్నారని వివరించారు. ఎల్లమ్మగడ్డతండా ఓటర్లను బమ్మెర గ్రామపంచాయతీ నుండి తొలగించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవసాని కపాకర్, ఎన్నకూస యాకయ్య గుడి కందుల నరేష్, జంపాల రాజు, జోగు గోపి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ పేరు పెట్టడం హర్షణీయం

నవతెలంగాణ-పాలకుర్తి

ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఎక్స్టైల్ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం హర్షణీయమని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పాలకుర్తిలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలీలకు అరుదైన గౌరవం ఇచ్చిందని తెలిపారు. పద్మశాలీలందరూ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ లో చేరిన విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడంతోపాటు నెలకు రూ.2,500 చొప్పున స్కాలర్‌షిప్ మంజూరు చేయడం వంటి నిర్ణయాలు తీసుకున్న సీయం రేవంత్ రెడ్డి కి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, ఉపాధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వర్లు, వరప్రసాద్,చిలకమారి ఉప్పలయ్య, చిలుకమారి సోమేశ్వర్, శ్రీధర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

ఎదిగే నాయకుడిపై ఓర్వలేకనే విమర్శలా..?

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందిర**

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై బిజెపి నేత లు చేస్తున్న వివాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ, తమ నాయకుడు ఎదుగుదల ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజ కవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సింగపురం ఇందిర అన్నా రు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎదుగుతున్న యువ నాయకుడిపై బీజేపీ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో దేశ ప్రజలు లేరన్నారు. బీజేపీ నేతలు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్న మోదీ, అమిత్‌షాలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి అం డదండలతో జరుగుతుందని ఆరోపించారు. బీజేపీ అనుసరిస్తున్న దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, వారి ద్వేషపూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దేశానికి స్వతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయని, త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీయని, సబ్బండ వర్గాలను సమానత్వం, ప్రజల హక్కుల కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీఅని తెలిపారు. మతాల, కులాల, ప్రాంతాల మధ్య చిచ్చురేపుతూ, అసత్య ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. బీజేపీనేతలు తక్షణమే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

వ్యాపారి పబ్బ పుల్లయ్య మృతి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో సుమారు ఆరు దశాబ్దాలుగా ఐరన్ వ్యాపారంలో రాణించిన పబ్బ పుల్లయ్య ఐరన్ మర్చంట్ యజమాని పబ్బ పుల్లయ్య (92) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొన్ని నెలలుగా వద్ధాప్య అస్వస్థతతో ఉన్న పుల్లయ్య ఈ రోజు తుది శ్వాస విడిచారు. ఒకనాటి జనగామ తాలూకా కేంద్రంలోని వ్యాపార కుటుంబాలలో డిగ్రీ పట్టా పొందిన తొలి యువకుడు పబ్బా పుల్లయ్య. జనగామలో జరిగిన సామాజిక, ఆధ్యాత్మిక, సేవా రంగాలకు ఎవరు సారథ్యం వహించినా తన వంతు సహకారాన్ని అందించి ప్రోత్సహించే వారు. ఆయన మరణానంతరం కూడా తన నేత్రాలను లయన్స్ నేత్ర దానం విభాగం చైర్మన్ గంగిషెట్టి ప్రమోద్ కుమార్ ప్రేరణతో దానం చేసి ఇరువురికి కంటి చూపు కలిగించుటకు దోహదపడ్డాడు. సేవా నిరతుడు పబ్బ పుల్లయ్య మతి పట్ల పట్టనంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వారి గహం సందర్శించి నివాళులర్పించారు. పిత వియోగానికి గురైన ఐరన్ అండ్ పెయింట్స్ అసోషియేషన్ నాయకుడు, లయన్స్ క్లబ్స్ జిల్లా అదనపు కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ ఆయన సోదరులకు ఓదార్పు పలుకుతు పుర ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

ఓదార్పు పలికిన ప్రముఖులలో పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశురాములు, కాసం అంజయ్య, ఉదయమే పరీక్ష చేసి మతి వార్త ప్రకటించిన కల్నల్ డా. మాచర్ల బిక్షపతి, ఛాంబర్ అధ్యక్షుడు పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, లక్ష్మి నర్సయ్య, వై. సంజీవరెడ్డి, బజాజ్ కుటుంబ సభ్యులు, నాగబండి సుదర్శనం, రవీందర్, అల్లాడి ప్రభాకర్, జైన రమేశ్ ఐత శ్రీనివాస్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు...

మండలంలో కలెక్టర్ పర్యటన.

నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్నగూడూరు మండలంలో శుక్రవారం మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని నిర్మాణ దశలో కోర్టు స్టే రావడం వల్ల ఆగిపోయిన కస్తూర్బా హాస్టల్ బిల్డింగ్ ని సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో వివిధ అంగన్వాడి సెంటర్లను, హై స్కూల్, కస్తూర్బా స్కూల్, ఎంపీడీవో కార్యాలయాలను, ఉగ్గపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అక్కడి నుంచి చిన్న గూడూరు మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం ఆకేరు వాగు వరద తాకిడికి కొట్టుకుపోయిన గంగమ్మ, పెద్దమ్మ గుడులను మరియు బ్రిడ్జిని పరిశీలించారు. ఈ పర్యటనలో చిన్న గుడులు తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, గ్రామ కార్యదర్శి సోమన్న, అధికారులు తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ పనులు ప్రారంభం

'నవతెలంగాణ' వార్తకు స్పందన

నవతెలంగాణ - మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పనులను ఎటకేలకు కాంట్రాక్టర్ ప్రారంభించారు. శుక్రవారం సదర్ కాంట్రాక్టర్ డోజర్లతో మట్టి దిబ్బలను సదనం చేస్తూ కంకర పరిచారు. గత పది రోజుల క్రితం బురదలో ప్రయాణికులు నడిచేదెలా "శీర్షిక" నవతెలంగాణలో వచ్చింది. దీనిపై స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం సదర్ కాంట్రాక్టర్ ద్వారా పనులు జరిగేలా ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్టాండు పనులను పున ప్రారంభించారు. బస్టాండ్ మెరుగైన అభివృద్ధి కోసం కృషి చేసిన నవతెలంగాణకు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

డీఎంహెచ్ఓ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (పల్లె దవఖానా)ల్లో ఇక నుండి హెచ్ఐవీ స్క్రీనింగ్ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ మురళిధర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ లు, సంబంధిత ఏఎన్‌ఎంలకు హెచ్ఐవీ స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఐసిటిసిలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇక నుండి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, క్లస్టర్ ప్రోగ్రాం ఇన్చార్జి జ్యోతి, కౌన్సిలర్ రమేష్, కెవి రాజు,రామకష్ణ, సారయ్య, పల్లె దవాఖాన వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలు తదితరుల పాల్గొన్నారు.

సబ్సిడీ పట్టాలు పంపిణీ

మున్సిపల్ చైర్మెన్ రామచంద్రయ్య, కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయల సబ్సిడీకి సంబంధించిన పట్టాలను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. లబ్దిదారులుగా ఎంపికై, సిలిండర్ పొందిన వారికి డిబిటి ద్వారా బ్యాంక్ అకౌంట్ లోకి సబ్సిడీ జమ చేస్తున్నారన్నారు. అకౌంట్లో డబ్బులు జమ కానట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1967, 18004250033కు కాల్ చేసి పరిష్కరించుకోవచ్చునని అన్నారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించిన పత్రాలను రేషన్ డీలర్లు వార్డ్ ఆఫీసర్ల సమక్షంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు కర్నే నాగరాజు, దొంగరి శంకర్, జై సింగ్, నల్లపు రాజు, ఆర్ ఐ రాజయ్య, రేషన్ డీలర్లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోషణ మహోత్సవం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు మట్టేవాడ సెక్టార్ పరిధి బొద్దుగొండ, జగన్ నాయకులగూడెం, కూడా ఎర్రగుంట తండా, కొల్లాపురం గ్రామపంచాయతీల పరిధిలోని ఆయా అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం బొద్దుగొండ గ్రామంలోని రైతు వేదికలో పోషక మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి, సూపర్వైజర్ శ్యామలాదేవి, వివిధ గ్రామాలలోని అంగన్వాడీ టీచర్లు పెనుక భారతి , భవాని పూలమ్మ, రాధ, మంగమ్మ, అనూష. సరోజన. సుశీల. భారతి, రమణమ్మ ఆయాలు, ఏఎన్ఎం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గూడూరు మండల కేంద్రంలో..

మండల కేంద్రంలోని గూడూరు సెక్టార్ పరిధిలో గూడూరు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషక మాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాలింతలకు సీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ కళావతి, పోషకాభియాన్ కోఆర్డినేటర్ చైతన్య,అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రమణమ్మ, అనిత, సువర్ణ, మంగమ్మ, ఆయాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : పోషణ మాసం వారోత్సవాల్లో భాగంగా కేసముద్రం సెక్టార్ పరిధిలో సామాజిక వేడుకలు పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, పుట్టినరోజు వేడుకలు ,గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సిడిపిఓ శిరీష ,మెడికల్ ఆఫీసర్ కిషోర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,హెల్త్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ బండారు సునిత, మంద సరిత, అన్నెపాక పద్మ, యాశోద ,పెదగోని సునిత ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పోలిస్ వాహనాలను తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మహబూబాబాద్ సబ్‌డివిజన్‌కు చెందిన పోలీస్ వాహనాల పనితీరు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య తనిఖీ చేశారు. పోలీస్ వాహనాలను నితరంతరంగా ప్రజాసేవలకు వినియోగించాల్సి ఉన్నదన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తదితర వాటిపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ(ఎంటీఓ) సోములు, ఆర్.ఐ అనిల్ డ్రైవర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంఈవో

నవతెలంగాణ-పెద్దవంగర:

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఎంఈవో గుగులోత్ రాము సందర్శించారు. అవుతాపురం ప్రాథమిక పాఠశాల, పోచంపల్లి, గంట్లకుంట గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలు, పెద్ద వంగర ఎక్స్ రోడ్డు ప్రాథమిక పాఠశాల, చిన్నవంగర కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంఈవో ఉపాధ్యాయుల బోదన తీరును పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీ సంతోష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కౌన్సిలర్ యమునా జంపా

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధి 4వ వార్డు రాజీవ్ నగర్ లో మునిసిపాలిటీ నిధులు రూ.15 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు పనులకు శుక్రవారం స్థానిక కౌన్సిలర్ యమునా జంపా ప్రారంభించారు. 3,8వ వార్డు కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి,నర్మిటి గజానంద్ లతో కలిసి స్థానిక కౌన్సిలర్ పేర్ల యమునా జంపన్న పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో సమస్యలు ఉంటే స్థానికులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వెంకటరమణ, తూర్పాటి మదర్, తూర్పాటి శ్రీను,విజయ్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో సత్తా చూపుతున్న బుడుతడు



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల వాసి సత్తా చాటాడు. తాజాగా వరంగల్ లో తొమ్మిదవ జాతీయస్థాయి షోటో కాన్ కరాటే ఛాంపియన్షిప్ - 2024 పోటీలు జరిగాయి. మండలానికి చెందిన ఆకుతోట కార్తికేయ ఈ పోటీల్లో ఆరెంజ్ బెల్ట్ కట్ ఆఫ్ విభాగంలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగే కరాటే పోటీల్లో పాల్గొనీ మళ్లీ గోల్డ్ మెడల్ సాధిస్తాడని అతని కోచ్ యాకూబ్ పాష తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, కోచ్ యాకూబ్ పాషను నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా తండ్రి ఆకుతోట సంతోష్ బాబు మాట్లాడుతూ చిన్నతనంలోనే పిల్లలకు కరాటేలో కోచింగ్ ఇవ్వడంతో ఆత్మరక్షణకు కరాటే విద్య దోహదపడుతుందని, పాఠశాల స్థాయి నుంచే కరాటేపై శిక్షణ అవసరమని నిర్వాహకులు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ - మరిపెడ

సంక్షేమ హాస్టల్, ఆశ్రమ హాస్టల్, గురుకుల పాఠశాల తదితర పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజన వసతులు కల్పించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్‌వాడీకేంద్రం, మధ్యలో ఉన్న ఆకేర్‌వాగు, మరిపెడ మండలంను, గిరిపురం కస్తూర్బా వసతి గృహం, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. క్రమశిక్షణ కలిగిన విద్య తో ఉన్నత శిఖరాలకు అధిరోహించొచ్చని అన్నారు. మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని అన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్, వార్డెన్లను ఆదేశించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, తదితరవి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రస వాలుప్రోత్సహించాలని, ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పోష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామతం పోష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధి శానిటేషన్, ఫాకింగ్, తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, కెజీవిబి ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి నాయక్, హెచ్ డబ్ల్యు ఓ నాగరాజ్, తదితరులు ఉన్నారు.



పాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ పాత్ర కీలకం

నవతెలంగాణ-గూడూరు



ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో . తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న గిరిజన గురుకుల పాఠశాల కళాశాలలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ పాత్ర చాలా కీలకమని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి సురేందర్ అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల కళాశాలలో సభ్యత్వ నమోదు క్యాంపియన్‌ను రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 28 వరకు వివిధ గురుకులాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ గురుకులాల జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 28న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురుకులాలలో గత ఐదు ఆరు సంవత్సరాల నుండి ప్రమోషన్లు బదిలీలు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అది ఉపాధ్యాయ ఫెడరేషన్ వలన అది సాధ్యమైందని అన్నారు. పోరాట ఫలితంగానే నేడు గురుకుల పాఠశాలలో బదిలీలు ప్రమోషన్లు చేపట్టడం జరిగిందని అన్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లకు జీతాలను వెంటనే పెంచాలని త్వరలోనే ప్రిన్సిపల్ సెక్రెటరీ గురుకుల కార్యదర్శిని కలిసి వారి సమస్యలను వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ గురుకుల వింగ్ రాష్ట్ర నాయకులు వెంకటరమణ డాక్టర్ అంబేద్కర్ బాలాజీ, గోపికష్ణ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ధనసరి రమేష్ ,గూడూరు మండల కార్యదర్శి రవీందర్ దామరవంచ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హేమంత్‌నాయక్, ఉపాధ్యాయులు రాజమౌళి, సునీత, వనజ, సంజీవ, వీరన్న రవి తదితరులు పాల్గొన్నారు.


ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించాలి



నవతెలంగాణ-గూడూరు

మండల పరిధిలోని ఎరువుల డీలర్లు ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని మహబూబాబాద్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎరువుల డీలర్లకు వ్యవ సాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యమైన ఎరువులు విక్రయించాలని సూచించారు ఎప్పటికప్పుడు పెండింగ్ వివరాలు క్లియర్ చేయాలని అన్నారు. బిల్ బుక్‌లు రిజిస్టర్ నందు నమోదు చేయాలని, స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్, మండల పరిధి డీలర్లు పాల్గొన్నారు

జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

జీఓ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలని టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డిఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ 317 బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని, పిఆర్సి వెంటనే అమలు చేయాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు మ్యూచువల్ కు అవకాశం ఇవ్వాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిచ్చా నాయక్, భావు సింగ్, రాందాస్, చిరంజీవి, ఏహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర పోషక సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల



మిర్చి పంటలలో పోషక యాజమాన్య పద్ధతులు,సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసా య అధికారి కె.రామారావు అన్నారు. మండలంలోని మర్రిగూడెం గ్రామంలో వ్యవసాయ అధికారులు శుక్రవారం మిర్చి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఏవో రామారావు మాట్లాడుతూ ఎరువులు మోతాదు కు మించి వాడ వద్దని,పై పాటుగా వేసిన కాంప్లెక్స్ ఎరువులు మొక్కకు ఎక్కువగా లభ్యం కానందున ఆఖరి దుక్కిలలో మాత్రమే వినియోగించాలన్నారు. సూక్ష్మ పోషకాల లోపాల వల్ల ఆకులు గిడసబారి రంగు మారుతాయని, మొక్క తొలి దశలోనే వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేయాలని అన్నారు. మరిన్ని సలహాలు, సూచనలకు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



మెరుగైన వైద్య సేవల ద్వారానే గుర్తింపు

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ హాస్పిటల్ లలో ప్రజలకు, రోగులకు చికిత్స అందించే సమయంలో మార్గదర్శకంగా ఉంటూ వారికి నాణ్యమైన వైద్య సేవలను అందించడం ద్వారానే మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా సూపరింటెండెంట్ వెంకట్రాములు అన్నారు. స్థానిక హాస్పిటల్ లో విధులు నిర్వహించి ఇటీవల బదిలీ పై వెళ్ళిన వైద్యులు డాక్టర్ చింత రమేష్,డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ బాలు,డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రాజ్ కుమార్, సిబ్బంది అనంతోనమ్మలను శుక్రవారం స్థానిక సిహెచ్ హాస్పిటల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ వెంకట్రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేపడుతున్న ప్రతి ఒక్కరికీ స్థానం చలనం అని ఎక్కడ ఉద్యోగాలు చేసిన ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి శ్రీధర్,స్థానిక వైద్యులు హన్మంత రావు, పి జ్యోతి, వైద్య సిబ్బంది జ్యోతి, స్వాతి, రవి తదితరులు ఉన్నారు.

రూ.4 లక్షల నిధులు మంజూరు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తొర్రూరు మండలం ఖానాపురం గ్రామం లోని ఈద్గా పనులు పెండింగ్లో ఉన్నందున ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ని కలిసి సమస్యని తెలిపారు. వెంటనే స్పందించి ఈద్గా పనులు పూర్తి చేయ డానికి రూ.4లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం గ్రామ ముస్లిం మైనార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ పాషా. కాంగ్రెస్ నాయకులు మిత్తింటి హరీష్, రామచంద్రు, బచ్చలి లచ్చయ్య, సోమయ్య, మల్లి బాబు, ఎండి హాజరత్, ఎండి మురుషద్దీన్, అక్బర్ అబ్దుల్లా, మైదిన్ ఎండి బషీర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

అబ్బాస్ ఆలీ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు వెనగండ్ల మురళి కుటుంబానికి అబ్బాస్ అలీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎస్ఎం హుస్సేన్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురళి కుమారుడు, కూతురు భవిష్యత్తులో తమ చదువుకు విన్నంటూ ఉండి సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు వెంకన్న, ఎండి యాకూబ్ పాషా, రహీమ్, మహబూబ్ పాషా, కందునూరి వెంకన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు గురై డిగ్రీ విద్యార్థి మృతి

తీవ్రంగా గాయపడిన తల్లి, ఖమ్మం హాస్పిటల్‌కు తరలింపు

నవతెలంగాణ-గార్ల

మండలంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం కు మండలంలోని పాత పోచారం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి మతి చెందిన విషాద సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని పాత పోచారం గ్రామానికి చెందిన అల్లం కోటేశ్వరి, కుమారుడు అల్లం ప్రవీణ్ (20) గ్రామ సమీపంలోని తమ వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుండ సమీపంలోని చెట్టు క్రిందకు వెళ్లగా చెట్టుపై ఒక్క సారిగా పిడుగు పడటంతో కుమారుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఖమ్మం హాస్పిటల్ కు తరలించగా అప్పటి కే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా తల్లి కోటేశ్వరికి సైతం తీవ్రంగా గాయపడగా వైద్యం నిమిత్తం ఖమ్మం హాస్పిటల్ కు తరలించారు.

యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పిడుగు పడి మతి చెందిన యువకుడి వివరాలను రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు.



ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం వల్లే...

నవతెలంగాణ- కేసముద్రం రూరల్

ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుకి అప్పజెప్పడం మూలంగా నిరుద్యోగ సమస్య ఏర్పడుతుందని సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలంలోని తాళ్ళ పూసపల్లిశాఖ మహాసభలు మార్తినేని పాపారావు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మహాసభలకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు గునిగంట రాజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాదుల. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పాలనలో మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అమ్ముతుందన్నారు. రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు, ఇండ్లు, కట్టించాలని, మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వాలని, రూ.500కు గ్యాస్ ఇస్తామని, తదితర హామీలిచ్చి అమలులో విఫలమవుతోందన్నారు. ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుంటే పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా గొడిశాల వెంకన్న, సహాయ కార్యదర్శిగా మాద.శ్రీనివాస్‌ను ఎన్నుకునఆనరు. తులసిమొగ్గ శేఖర్, మేకల మురళి, మండల.నాగమ్మ, గొడిశాల రమా, నాగుల కాంతమ్మ, బత్తుల చినవెంకటయ్య, జన్నాట జ్యోతి, దొంతరబోయిన సరిత, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిర్వీర్యం కుట్రలు మానుకోవాలి

జిల్లా పీడీ ఆఫీసులో సీఐటీయూ వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్యాతండాలోని మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెస్త సంపూర్ణ ద్వారా స్నేహ బిందు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పీడీ కార్యాలయంలోని ప్రతినిధి రాజుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్‌కు నష్టమని అన్నారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని అన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో 10 ప్రకారం టీచర్‌కు రూ.2లక్షలు హెల్పర్‌కు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులు తిరుపతమ్మ, స్వరూప, లలిత, సరోజ, నీలాదేవి, పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ దేశంలో మహిళలు, పిల్లలపై పెరుగుతున్న ఘోరమైన హింస సమాజంలో, పని ప్రదేశాలలో మహిళలపై కొనసాగుతున్న వివక్షను చూసి ప్రజలు ఆందోళనచెందుతున్నారన్నారు. మహిళలపై అన్ని రకాల వివక్ష, హింసను అంతం చేయడానికి, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొద్ది రోజుల క్రితం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్కతా నగరంలోని ఆర్జీ కారు ప్రభుత్వ వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన దారుణ అత్యాచారం, హత్య ఘటనలు, తదిర ఘటనలు రోజురోజుకు పెట్రేగిపోతున్నాయన్నారు. అత్యాచారాలను తక్షణమే అరికట్టాలని అన్నారు. దేశంలో పార్టీలకు అతీతంగా మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, అత్యాచారాలకు పాల్పడ్డ, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన చట్టాలను తేవాలని డిమాండ్ చేసినారు. నాయకులు సోమారపు ఎల్లయ్య వివిధ గ్రామాల మహిళలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థినులు

నవతెలంగాణ-చెన్నారావుపేట


మండలంలోని జల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో నిర్వహించిన 10వ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలో పాఠశాలకు చెందిన రాజేశ్వరి, ఆశ్రిత, అంజలి అనే విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 21, 22, 23వ తేదీల్లో కరీంనగర్ జిల్లా సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల పిడి బిక్షపతినాయక్, ఏపిపిసి చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు నాగేశ్వరచారి, జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత అశోక్, శైలజ, అనిత, పద్మావతి, తదితరులు అభినందించారు.



స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని తహశీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్‌నాయక్ కోరారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని చింత నెక్కొండ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు చేపట్టబోవు కార్యక్రమాలను వారు వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సైనికులు అయినటువంటి గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాసులు, ఏపిఎం కష్ణమూర్తి,గ్రామ వైద్యాధికారి నవ్య కష్ణ, పంచాయతీ కార్యదర్శి సరిత,స్థానికులు మల్లయ్య, గురువా రావు, రతన్ రావు తదితరులు పాల్గొన్నారు.



విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం అమానుషం

నల్లబెల్లి ఆర్యవైశ్య సంఘం

నవతెలంగాణ-నల్లబెల్లి

భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి తొలగించడం అమానుషం అని వరంగల్ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా, నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో శుక్రవారం మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్‌గుప్తా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వానికి మెమొరండం అందించామని అన్నారు. ప్రభుత్వం ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసేలాంటి చర్యలు తీసుకోరాదని తెలుగుజాతి ఐక్యతకై 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను భావితరాలకు, తెలుగు జతికి తెలియజేయాలని ఆయన పేరును తొలగించడం లాంటివి సరికాదని తీవ్రంగా ఖండించారు. ఆర్యవైశ్యులంతా పార్టీలకు అతీతంగా ఒక్కతాటిపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మురికి మనోహర్, గంగిశెట్టి నాగభూషణ్, మురికి రవీందర్, పురం బద్రీనాథ్, గంగిశెట్టి శ్రీనివాస్, నీల శ్రీనివాస్, రామిని సంతోష్, బచ్చు కిరణ్, పుల్లూరి శివప్రసాద్, శివరాత్రి శ్రీనివాస్, పురం సతీష్, వెంకన్న, నాగరాజు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలి

నవతెలంగాణ-సంగెం

ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా కషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మండల స్థాయి ప్రైమరీ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్, యూపీ లెవెల్ బయో సైన్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేలాకషి చేయాలని తెలిపారు. నవంబర్ నెలలో జరిగే ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని, ప్రాక్టీస్ టెస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులను ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, హాజరు శాతం పెంచే విధంగా కషి చేయాలన్నారు. తరగతి గదిని, పాఠ్య బోధనను పరిశీలించి, పిల్లలకు తగిన సూచనలు చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం పిల్లల అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ నరసింహ చార్యులు, కాంప్లెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పూజారి విక్రమ్, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఏవీఆర్ చార్యులు, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ కుమారస్వామి, సిఆర్‌పిలు శ్రీధర్, సరిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలను

అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ, ధర్మ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో భారీ ర్యాలీ, ధర్నాను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మేకల సుమన్ పాల్గొని మాట్లాడుతూ అగ్రకులాల వారికి కార్పొరేట్ చదువులు బీసీ,యసి, యస్టి, పిల్లలకు స్మశానం లాంటి బడుల్లల్లో చదువులా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యదర్శి పొదిల సాయిబాబా, జిల్లా అధ్యక్షులు కేడల. ప్రసాద్, వర్ధన్నపేట ఇంఛార్జి మురళి కష్ణ, పాలకుర్తి ఇన్చార్జి సునీల్, వెంకటస్వామి, శివకష్ణ శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ స్టూడెంట్ యూనియన్ ఇంఛార్జి పురేళ్ల విష్ణు, వర్ధన్నపేట మీడియా ఇంఛార్జి కంజర్ల రంజిత్,గణేష్, శ్రీకాంత్, స్వామి, సదానందం, సాయి, నాయకులు పాల్గొన్నారు.



అర్హులైన వారికి మత్స్య శాఖలో సభ్యత్వం ఇవ్వాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రతి గ్రామంలో అర్హులైన ముదిరాజ్‌లకు మత్స్య శాఖలో సభ్యత్వం ఇస్తూ ఆ శాఖను బలోపేతం చేయాలని మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మెపా ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాల మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణిని జిల్లా కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్యశాఖలో సభ్యత్వాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మత్స్యకారులకు సొసైటీ సభ్యత్వాల మీద, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సబ్సిడీల గురించి అన్ని గ్రామ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులతో జిల్లా స్థాయిలో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ముదిరాజు మహిళలకు ముఖ్యంగా మహిళా సొసైటీల ఏర్పాటుకు కషి చేసి ముదిరాజ్ మహిళలకు ఆర్థిక భరోసాతో పాటు ప్రమాద భీమా వర్తింపజేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజుముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కబ్జాకు గురైన చెరువులను కాపాడి ముదిరాజులకు మేలు చేయాలని, వరంగల్ జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కష్ణా ముదిరాజ్ మాట్లాడుతూ చేప పిల్లలను గత సంవత్సరంలో లాగానే పూర్తిస్థాయి సబ్సిడీతో ఇవ్వాలని లేనిపక్షంలో చేప పిల్లలకు బదులు నగదు బదిలీని ఇవ్వాలని అన్నారు.



పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

జిల్లా సంక్షేమ అధికారిని కె శిరీష

నవతెలంగాణ-ములుగు

తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదనీ విద్యార్థులకు జిల్లా సంక్షేమ అధికారిని కె శిరీష అవగాహన కల్పించారు. పోషణ మాసంలో సందర్భంగా శుక్రవారం ములుగు పట్టణంలోని సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో కరస్పాండెంట్ ఎరువ కవిత ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని కె శిరీష హాజరై మాట్లాడారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురికారని, రక్తహీనతకు గురికాకుండా ఉంటారని సూచించారు. సఖీ సెంటర్ సిబ్బంది 181 సేవల గురించి అవగాహన కల్పించారు.హబ్ సిబ్బంది కూడా చైల్డ్ లైన్ నంబర్ 1098 గురించి వివరించారు. అంగన్వాడి, సఖీ చైల్డ్‌లైన్, హబ్,ఉమెన్ సేవల గురించి అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ స్కూల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గం గుట్టపై కాకతీయుల రాతి కట్టడాలు అద్భుతం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల దట్టమైన అటవీ ప్రాంతంలో కట్టడాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి

దుర్గం గుట్టపై ఉన్న కాకతీయుల భారీ రాతి కట్టడాలు, తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ, ఐలాండ్ ప్రదేశాలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో దట్టమైన అడవిలో ఉన్న దుర్గం గుట్టను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్‌జాదవ్‌తో కలిసి సందర్శించారు. దుర్గం గుట్ట ప్రాముఖ్యత రాతి కట్టడాల చరిత్ర అటవీ విస్తీర్ణం పలు అంశాలను జిల్లా కలెక్టర్‌కు అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్‌యాదవ్ కులంకషంగా వివరించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ ఐలాండ్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గం గుట్ట, బ్లాక్ బెర్రీ ఐలాండ్ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివద్ధి చేయాలని, ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం సెల్ఫీ పాయింట్స్, దుర్గగుట్ట చుట్టూ పై భాగంలో రైలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ బెర్రీ ఐలాండ్‌లో పర్యాటకుల ఆటవిడుపు కోసం పలు క్రీడా అంశాలను ఏర్పాటు చేయాలని, చరిత్ర పర్యాటకులకు వివరించేందుకు గైడ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. క్లాక్ టవర్ వెళ్లే మార్గంలో చెక్కతో చేసిన మెట్లను అమర్చాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్లాక్ టవర్ పైభాగం నుంచి చుట్టూ అటవీ అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



జిల్లా అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ములుగు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ములుగు జిల్లాలో వెంకటాపురం మండలంలోని నంది పహాడ్ గుత్తి కోయ హాబిటేషన్ ను సందర్శించి గిరిజనుల జీవన శైలి విధానాన్ని గుర్చు వారిని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ అండ్ హెల్త్ అంశంలో గిరిజనులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు అవసరమవుతాయో అనే అంశాలపై చర్చించారు. అనంతరం భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ తన చాంబర్ సమావేశం నిర్వహించారు.

భూగర్భ డ్రైనేజీ, వరద నీటి వ్యవస్థకు డిపిఆర్ రూపొందించండి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరంలో చేపట్టనున్న భూగర్భ, డ్రైనేజీ వరద నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు కోసం డిపిఆర్ రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వరద నీటి పారుదల నీటి సరఫరా వ్యవస్థ సమగ్ర మాస్టర్ ప్లాన్ పై బెంగ ళూరు కు చెందిన శుభ్ కన్సల్టెన్సీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొని సమర్థ వంతంగా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద మహా నగరమైన వరంగల్ సమగ్ర అభివద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దష్టి సారించి బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని, మౌళిక సదుపాయాల కల్పనతోపాటు సిటీ ఇమేజ్ ను పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుటకు ఆదేశాలు జారీ చేసిన మేరకు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు కన్సల్టెంట్‌లను ఆహ్వానించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేసినపుడే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సఫలం అవుతుందని, ఆయా విభాగాలు భాగస్వామ్యం అయి వారి సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకోవడం ద్వారా సర్వే కోసం క్షేత్ర స్థాయిలోకి వెళ్లినపుడు సమస్య సులభం గా అవగతం అవుతుందని అన్నారు. రెవిన్యూ ఇరి గేషన్ వారి సహకారం తో ముందుకెళితే భూసేక రణ వంటి అంశాల్లో ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు వేలకోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ(యు జీడి) ఏర్పాటు జరగాలని, స్మార్ట్ సిటీ ద్వారా కొత్త రోడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, కేవలం ప్రాథమిక స్థాయి లో సంబంధిత అధికారుల కు భూగర్భ డ్రైనేజీ, వరద నీటి పారుదల పై అవగాహన కోసం మాత్రమే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ నగరం లో యుజీడి ఏర్పాటు కు డిపిఆర్ రూపొందిస్తున్న తరుణంలో వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు యు జీడి ఏర్పాటు లో ఆయా విభా గాలకు చెందిన అంశాల పై అవగాహన కలిగి ఉండి అమూల్య మైన సూచనలు, తాజా సమాచారం అంద జేయాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు పై ఎన్పిడిసిఎల్, ఆర్, బి, టౌన్ ప్లానింగ్, బల్దియా ఇంజనీరింగ్, కాకతీయ పట్టణాభివద్ధి సంస్థ, ట్రాఫిక్ పోలీసు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, ఎన్ఐటిలకు చెందిన అధికారులు ప్రాథమికంగా వారి అభిప్రాయాలను వెలి బుచ్చారు. శుభ్ కన్సల్టెన్సీ కి చెందిన ప్రతి నిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగరం లో వారు చేపట్టబోయే సర్వే, అంశాలను గురించి కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సి జీఎం ఆపరేషన్స్ కిషన్, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, సి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సెక్రెటరీ విజయ లక్ష్మి ఇన్చార్జి ఎస్ఈ రాజయ్య ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్ ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామపంచాయతీలో రోజువారి కార్యకలాపాలు సాగాలన్న, గ్రామాల్లో గ్రామపంచాయతీ పరిధిలోని ఏమైనా రిపేర్లు చేయడానికి కూడా గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో కార్యదర్శుల అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు బత్తుల నర్సయ్య అభివర్ణించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎంపీడీఓ కిషన్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అవసరాల కోసం ఖర్చు ఖర్చు పెట్టడానికి కూడా డబ్బులు లేకపోవడంతో కార్యదర్శులు వారి జీతాల నుండి గ్రామపంచాయతీ అవసరాలను తీర్చవలసి వస్తుందని దాంతో కార్యదర్శులు తీవ్ర మానసిక, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటు న్నాము అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండగ ఏర్పాటు చేయవలసి ఉన్నందునగా కార్యద ర్శులకు మోయలేని ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఖర్చు పెట్టిన డబ్బులకు గాను ఐఎఫ్ఎంఎస్ ద్వార పేమెంట్ చేసిన చెక్కులు సుమారు 10 నెలలుగా క్లియర్ కాలేదు అన్నారు. దీని వల్ల ఏ ఒక్క ఏజెన్సి, ఫ్రామ్, ఇతర షాపుల యజమానులు కూడా గ్రామ పంచాయితీలకు క్రెడిట్ ద్వార సామాగ్రి ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కావున తక్షణమే గ్రామ పంచాయితీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిఓ ప్రకాష్, లక్ష్మీ, రాజు, శాంతి రాజ్, శ్రీనివాస్, భూక్య మహేందర్, సుమలత, విజేందర్, వీరేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం : మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు దోమల రజిత ఆధ్వర్యంలో ఎంపీడీవో ఈగల భారతికి అందించారు. గ్రామ పంచాయతీ ఖాతాలలో నిధులు లేక రోజువారి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించలేక పోతున్నారు. నిధులు లేకపోవడంతో థర్డ్ పార్టీ ఏజెన్సీ సైతం గ్రామ పంచాయతీలకు నగదు లేనిదే అవసరమైన సామాగ్రిని ఇవ్వలేని దుస్థితి నెలకొన్నది. సిబ్బంది జీతాలు లేక పారిశుధ్య నిర్వహణ లోపం సైతం గ్రామాలలో ఏర్పడుతున్నది. నిధుల కొరతతో పంచాయతీ కార్యదర్శులు నెలవారి వేతనాలను గ్రామ పంచాయతీల అభివద్ధికి ఖర్చు పెడుతూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీకి అవసరమైన నిధులు మంజూరు చేసి కార్యదర్శుల పని భారంతో పాటు ఆర్థిక భారాన్ని సైతం తగ్గించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు అబేద బేగం, పులి స్రవంతి, మాలతి, దివ్య, అనిత, షేక్ సుల్తానా, కల్పన, నట్ల సుప్రజ, యుగేందర్, సుధాకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

పర్వతగిరి : పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, పనిభారాన్ని తగ్గించాలని శుక్రవారం పర్వతగిరి ఎంపీడీఓ శంకర్ నాయక్‌కు పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ అందని వేతనాలు, పండుగలకు నిధులు కేటా యించాలని, అభివద్ధి కోసం గ్రామాలకు స్వతహాగా ఖర్చు చేసిన డబ్బులు,ఇంకా ఎదుర్కుంటున్న పలు సమస్యలను వెంటనే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు మహమ్మద్‌మోయిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం పాల్గొన్నారు.

మహిళల భాగస్వామ్యంతో ఆరోగ్య సమాజం

వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, డాక్టర్ సురేష్

నవతెలంగాణ-పర్వతగిరి

మహిళా సంఘాల సభ్యులందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు అయినప్పుడే దేశంలో ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, ఇల్లంద వైద్యాధికారి డాక్టర్ సురేష్ సూచించారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ-24 కార్యక్రమంలో నాలుగవ రోజు డ్రై డే సందర్భంగా దోమల నివారణ చర్యలు, పారిశుద్ధ్య నిర్మూలనపై మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళాలతో కలిసి శ్రమదానం చేశారు. మహిళా సంఘా ల సభ్యులు పాఠశాల విద్యార్థుల సమన్వయ సహకారంతో మానవహారాన్ని నిర్వహించి పరిశుద్ధతను పాటించుటకు ప్రతి ఒక్కరు కషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి పొడవున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్యం పట్ల అవగాహన, దోమల నివారణ చర్యలు, మరుగుదొడ్డి ఉపయోగంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఏటీఎం వేణు, ఏపీవో నాగేశ్వరరావు, ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ, సీసీ గోలి కొమురయ్య, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు, వివో ప్రతినిధులు భాను, బొంతల రజిత, మౌనిక, అరుణ, హర్షవర్ధిని, వీవోఏలు ఆకుల స్రవంతి, తక్కలపెల్లి శోభ, పద్మావతి, కత్తి స్రవంతి, రమ్య, రమ, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, ఏఎస్ఎంలు, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జెడ్పీఎస్ఎస్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాలలో శుక్రవారం ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్‌తేజ పాల్గొని మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష కోసం మూడు, 6, 9 తరగతుల విద్యార్థులను సిద్ధం చేయాలని మన రాష్ట్ర ర్యాంకు మెరుగుపరచాలని ఉపాధ్యాయులను కోరారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పక్కాగా పాటించి బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ, మండల్ నోడల్ అధికారి జి లింగారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఏవిఆర్ చార్యులు, రిసోర్స్ పర్సన్స్ శ్రీధర్, శ్రీధర్‌గౌడ్, ప్రసాద్ 47 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దారి దోపిడీకి పాల్పడితే కఠిన చర్యలు

పోలీసుల అదుపులో అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్న ముఠా

నవతెలంగాణ-వాజేడు

దారి దోపిడీలకు పాల్పడుతూ అక్రమ డబ్బుల వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ అన్నారు. వాజేడు మండలం జాతీయ రహదారి పై అర్ధరాత్రి వాహన దారులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దారిదోపిడీదారుల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గురువారం అర్ధరాత్రి ఎటురునాగారం, మంగపేట గ్రామాలకు చెందిన పళ్ల రాంబాబు, పల్నాటి సతీష్, వద్ది కార్తీక్, మల్లెల కమలాకర్, వావిలాల జనార్ధన్, తాడూరు మధుకర్ అనే వ్యక్తులు, పోలీస్, ప్రెస్‌రిపోర్టర్ల పేర్లు చెప్పి మారణాయుధాలతో వాజేడు మండలం అయ్యవారిపేట నుంచి ఏటురు నాగరం వెళ్తున్న వ్యాన్‌ను ఆపి, ఏటూరునాగారం గ్రామానికి చెందిన ఎండీ సద్దాం హుస్సేన్ అను వ్యక్తిని, 20వేల రూపాయలు ఇవ్వాలని, లేకుంటే స్టీల్ రాడ్డుతో కొట్టి చంపుతామని బెదిరించారు. డబ్బులు ఇవ్వకపోతే పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లి కేసు పెడతాము అని బెదిరిస్తుండగా, వాళ్లందరూ ఏటూరునాగారం, మంగపేటలకు చెందిన వారని గమనించి అటుగా వస్తున్న లారీలను చూసి, అతను అరిచారు. దీంతో దోపిడీదారులు అక్కడి నుండి వారి వాహనాలలో పారిపోయినట్లు ఎండీ సద్దాం హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపారు.

కేంద్రమంత్రి రణ్వీత్ సింగ్‌ను సస్పెండ్ చేయాలి

సీనియర్ నాయకులు బొల్లు రమేష్‌కుమార్

నవతెలంగాణ-తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, బిజెపి ప్రభుత్వం వెంటనే కేంద్రం మంత్రి రణ్వీత్ సింగును వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై అనిత వ్యాఖ్యలను తీవ్రమైనవిగా పరిగణించాలని, కక్ష పూరితమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడు తన్విదర్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని బొల్లు రమేష్ కుమార్ డిమాండ్ చేశారు.

గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలి

ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన కార్యదర్శులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

గ్రామాల్లో రోజువారికార్యకలాపాలకు నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు ఆర్థికంగా, మానసికంగా పలు సమస్యలకు గురవుతున్నారని ఏటూరునాగారం మండలంలోని పంచాయతి కార్యదర్శులు ఎంపిడిఓ రాజ్యలక్ష్మికి మొరపెట్టుకున్నారు. రానున్న బతుకమ్మ, దసరా పండుగలకు గ్రామపంచాయతీల ద్వారా పలు కార్యకలాపాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ఖర్చుపెట్టిన డబ్బులకు ఐఎఫ్ఎమ్ఎస్ ద్వారా పేమెంట్ చేసిన చెక్కులు 10నెలలుగా క్లియరెన్స్‌కు నొచుకోలేదన్నారు. దీంతో గ్రామపంచాయతీకి ఏ ఒక్క ఏజెన్సీగాని, ఫర్మ్‌గాని, ఏ ఇతర షాపుల యజమానులు కూడా సహకరించడం లేదన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శిలు వారి జీతం నుంచీ ఖర్చులను భరిస్తు కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పంచాయతీలకు నిధులు మంజూరయ్యేలా చూడాలని వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమాదేవి, సందీప్, హసీన బేగం, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అభివద్ధికి కృషి చేస్తా

శ్రీఆంజనేయం ఆటో యూనియన్

నూతన అధ్యక్షుడిగా సంగి సందీప్

నవతెలంగాణ-గోవిందరావుపేట

శ్రీ ఆంజనేయం ఆటో యూనియన్ అభివృద్ధి కోసం డ్రైవర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని యూనియన్ నూతన అధ్యక్షుడు సంఘీ సందీప్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయం ఆటో యూనియన్ డ్రైవర్స్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యువతరానికి ఒక్క అవకాశం ఇవ్వాలని యూనియన్ సభ్యులందరు కలిసి ఇదే గ్రామానికి చెందిన సంగి సందీప్‌ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంగీ సందీప్ మాట్లాడితూ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. యూనియన్ ఉపాధ్యక్షులు, రైటర్‌గా పాయం వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులుగా ధోనీ సాయిలు, గోరంట్ల సాంబ శివరావు, సూడి వెంకటరెడ్డి, గాజుల చంద్రయ్య ప్రధాన కార్యదర్శిగా యనల వెంకటరెడ్డి, కార్యదర్శిగా చెను శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు వాసం కష్ణ, నమవరపు మహేష్, అంబాల లెనిన్, అంబాల ప్రవీణ్, శ్రీకాంత్, షేక్‌సుబానీ, కురుసం నాగరాజు, శనిగరపు నాగరాజు, పురుషోత్తం అరవింద్, భూక్యా తిరుపతి, బత్తుల సునీల్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీలో వరంగల్-2డిపో మేనేజర్ జోష్న, అసిస్టెంట్ మేనేజర్ ఆదేశానుసారం శుక్రవారం దివ్యాంగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32 మంది దివ్యాంగులకు 50శాతం రాయితీ బస్‌పాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భారతి, యల్. శంకర్ ఆర్టీసీ కంట్రోలర్, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.



ఆపరేషన్ కగన్‌ను ఓడించండి

-మావోయిస్టు వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

జె.ఎం.డబ్ల్యూ. పి డివిజన్ కమిటీ

నవతెలంగాణ-వెంకటాపురం

సీపీఐ (మావోయిస్టు) 20వ వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20వరకు డివిజన్ వ్యాప్తంగా విప్లవోత్సంతో జరుపుకోవాలని జె.ఎం.డబ్ల్యూ.పి డివిజనల్ కార్యాదర్శి వెంకటేష్ పేరుతో శుక్రవారం లేఖ విడుదల చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో నడుస్తున్న ఆపరేషన్ కగార్ దాడిని ఓడించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఏర్పడి సెప్టెంబర్ 2024 వరకు 20ఏండ్లు కావస్తున్నందున రెండు దశాబ్దాల కాలంలో శత్రువు తలపెడుతున్న క్రూరమైన దాడులలో కష్ట, నష్టాలకు ఎదుర్కొని పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి ఎన్నో విజయాలు సాధించారని ఆ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజా యుద్ధ రంగంలో విరోచితంగా పోరాడుతున్న పిఎల్‌జిఎ కమాండర్లకు, పార్టీ శ్రేణులకు, యోధులకు, జైల్లో మొక్కవోని దీక్షతో పోరాడుతున్న సహచరులకు, విప్లవ ప్రజానీకానికి, ప్రజాస్వామికవాదులకు, ప్రగతిశీలురకు డివిజన్ కమిటీ విప్లవాభివందనాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

జాతీయ సాధన సర్వేక్షణకు సన్నద్ధం చేయాలి



నవతెలంగాణ- నెక్కొండ

నవంబర్ మాసంలో జరగబోయే జాతీయ సాధన సర్వేక్షణ పరీక్షల కోసం ఇప్పటి నుంచే విద్యార్థులను నిష్ణాతులుగా మార్చి పూర్తిస్థాయిలో సన్నద్ధులను చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్‌తేజ ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులందరూ జాతీయ స్థాయిలో పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులకు నవంబర్ 19 జరుగుబోయే పరీక్షకు సంసిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఎంఈఓ రత్నమాల, ఎంఎన్ఓ రవికుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రంగారావు, రేణుక, స్టేట్ రిసోర్స్ పర్సన్ చార్యులు, రిసోర్స్ పర్సన్లు రామ్మోహన్, ప్రతాప్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు శుక్రవారం హాసిని చిట్ ఫండ్ వారు వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి అశోక్ మాట్లాడుతూ సిరిసిల్లలో జరుగుతున్న 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ - 2024 పోటీలకు వెళుతున్న క్రీడాకారులకు హాసిని చిట్ ఫండ్ ఎండి లింగం కిరణ్, మేనేజర్ శివప్రసాద్ లు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భీమగాని ముఖర్జీ, భవాని, లింగమూర్తి, కమల కుమారి, సందీప్ ఈశ్వర్, అర్విన్, సుమిత్ర పాల్గొన్నారు.



విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

నవతెలంగాణ-రాయపర్తి

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక పాఠశాల కళాశాలలో స్వేచ్ఛత హే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభ్రత పట్ల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి 3ఆర్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించి క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి వ్యక్తిగత శుభ్రత విధిగా అలవాటు చేసుకోవాలని సూచించారు.క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కూచన ప్రకాశ్, ఏపీఓ కుమార్, రాయపర్తి జిపి కార్యదర్శి వల్లే వినోద్‌కుమార్, గురుకుల ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ లీలా, కారోబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-వరంగల్

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ హెచ్చరించారు. శుక్రవారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 13మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13మంది మైనర్ బాలురను జువెనైల్ మేజిస్ట్రేట్ ఒక రోజు బాలల అబ్జర్వేషన్‌హోంకు పంపించారని తెలిపారు. ఇకపై వాహనాలు నడిపే మైనర్లను పట్టుకొని ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేసామని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఏడుగురికి వరంగల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.8వేల జరిమానా విధించినట్టు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 21మందికి రూ.30,100లు జరిమానా విధించినట్టు చెప్పారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ డివిజన్ కోనాపురంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు లేక డివి జన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులకు, అధికా రులకు ఈ సమస్యపై ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. విద్యుత్ పోల్స్ లేకపోవడంతో కర్రలకు సర్వీస్ వైర్ కట్టడంతో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కోనాపురం యువకులు శుక్రవారం విద్యుత్ అధికారులను కలిసి డివిజన్ పరిధిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కోనాపురం డివిజన్‌కి చెందిన కంటెస్టెడ్ కౌన్సిలర్ సతీష్‌తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు ఆకుల మనోజ్,డివిజన్ యువకులు అజయ్, అశోక్, నరేందర్, ప్రదీప్, యాకయ్య, నిఖిల్ పాల్గొన్నారు.



దానం చేసిన భూమిని పేదలకే ఇప్పించాలి

- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన స్థానికులు

నవతెలంగాణ-రాయపర్తి

దళిత గిరిజన వెనుకబడిన వర్గాల వారికి చదువుకోవడానికి సరైన సౌకర్యాలు లేవని గ్రహించి ఉచిత వసతితో కూడిన పాఠశాలను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడతామని కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని సొంతం చేసుకొని ప్రస్తుతం విక్రయించేందుకు సన్నహాలు చేస్తున్నట్టు గ్రహించి స్థానికులు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కిష్టాపురం, మోరిపిరాల గ్రామస్తులు మాట్లాడుతూ 23ఏండ్ల క్రితం యేర్రంరెడ్డి లవకుశరెడ్డి వారి తల్లిదండ్రులైన రామచంద్రరెడ్డి-నర్సమ్మ జ్ఞాపకార్థం గ్రామ శివారులోని 446 సర్వే నెంబర్‌లో 13 ఎకరాల 26 గుంటలను జియర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారికి భూదానం చేశారని, అయితే ఆ స్థలంలో పేదలకు ఉపయోగపడేలా ఎలాంటి నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. చివరికి 8సిమెంట్ ఫిల్లర్లు ఏర్పాటు చేసి వదిలి పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ భూమిని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలియడంతో విక్రయించకుండా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. జియ్యర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు భూమిని విక్రయించుకుండా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను, పేద విద్యార్థులకు విద్యా బోధన, వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ సజ్జన్, కృష్ణారెడ్డి, యాకుబ్‌రెడ్డి, అశోక్, వెంకట్రామ్, భూక్య రవి, కే శ్రీను, విష్ణుమూర్తి, గద్దె ఎల్లయ్య, వల్లపు వెంకన్న, సోమనర్సయ్య పాల్గొన్నారు.



అమరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-పర్వతగిరి

అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి అరెల్లి రవి అధ్యక్షత వహించగా సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే భాషమియా పతాకావిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో 4500మంది యువకిశోరాలు తమ ప్రాణాలను తునప్రాయంగా పెట్టి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి దూరల భూస్వాముల పటేల్ పట్వారి పెత్తందారుల ఆగడాలను అరికట్టి తెలంగాణను విముక్తి చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ చరిత్ర లేని బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి పార్టీ మతతత్వ ఉద్యమంగా చిత్రీకరించడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని, అలాంటి ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు ఏనాటికి నమ్మరని, తెలంగాణ సాయుధ పోరాటం అన్ని వర్గాల ఐక్యతతో సాగిన పోరాటమన్నారు. ఈ కార్యక్రమంలో గన్నారపు రమేష్, సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, గన్నారపు రమేష్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దామెర కష్ణ, కడమంచి యాదగిరి, అక్బర్, సారయ్య, సాయిలు, యాకూబ్ తెలంగాణా ప్రజా నాట్య మండలి వారిచే విప్లవ గీతాలు ఆలపించారు.



పర్వతగిరి మండలంలోని చర్లతండాలో స్థూపానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, బాషమియా నివాళులర్పించి ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం రోళ్లకల్ గ్రామంలో బైరు శాంతమ్మ స్థూపం వద్ద నివాళు లర్పించి భర్తగిరి మండలంలో ప్రజానాట్యమండలి కళాకారులచే అమరవీరులను స్మరించుకుంటూ కళారూప ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం టుక్యానాయక్ తండాలో టూక్యానాయక్ స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆరెల్లి రవి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి దామర కష్ణ పాల్గొన్నారు.


భగీరథ పైపులైన్ లీకేజీ.. వృధాగా పోతున్న నీరు

- లీకేజీతో కలుషితమవుతున్న నీరు

-అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలి

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని జాతీయ రహదారి కూడలిలో భగీరథ ప్రధాన పైప్లైన్ లీకేజీ కావడంతో ప్రజా అవసరాలకు ఉపయోగించే నీరు వధాగా పోతుంది. కూడలిలో పలుమార్లు మరమ్మతులు చేసినప్పటికీ నాణ్యత లోపంతో లీకేజీలు అవుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. లీకేజీ కారణంగా ప్రజలకు అందాల్సిన స్వచ్ఛమైన నీరు కలుషితం అవుతుంది. పైప్లైన్ లీకేజీ కారణంగా చివరి వాడల ప్రజలకు భగీరథ నీరు అందని ద్రాక్షలాగా మిగులుతుంది. స్థానికులు పలుమార్లు పైప్లైన్ లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులకు విన్నవించుకున్నారు. గత కొన్ని రోజులుగా పైప్ లైన్ లీకేజీ కారణంగా నీరు వధాగా అవుతున్న గాని అధికారులు కన్నెత్తి చూసిన దాఖలు లేవని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. మండలంలో పలుమార్లు ప్రధాన పైప్లైన్ లీకేజీ కారణంగా రోడ్లపై ఆరేసిన ధాన్యం సైతం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన దాఖలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన పైప్లైన్ లీకేజీని అరికట్టి శాశ్వత పరిష్కారాన్ని చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



దుండగులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతన్‌పల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు చుట్టూ రక్షణ కవచం ఏర్పాటు చేయాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించకపోతే రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఉద్యమకారుడు సారంగపాణి మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎల్బీనగర్ తారకరామ వీధి ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు బింగి సారంగపాణి (65) అనారో గ్యంతో గురువారం రాత్రి మరణించారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన సారంగపాణి టిడిపిలో అనేక పదవులు అనుభవించారు. అనంతరం 2001లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ పార్టీలో చేరి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. సారంగపాణి మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే వివిధ పార్టీల నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఆకేన వెంకటేశ్వర్లు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, అచ్చ విద్యాసాగర్, కొడారి రవి, రాంపల్లి శ్రీనివాస్, బొలిశెట్టి అశోక్, గాదె ప్రభాకర్, పెరుమాళ్ల లక్ష్మణ్, తదితరులు సారంగపాణి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బుస్సాపురంలో ఓటరు జాబితా సర్వే

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బుస్సాపురం గ్రామంలో శుక్రవారం డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల ప్రత్యేక అధికారి బోయపాటి చెన్న య్య ఓటరు జాబితా సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన స్థానికుడైన చెన్నయ్య ఎన్నికల ప్రత్యేక అధికారిగా విధి నిర్వ హణలో రావడం మండల ప్రజలందరూ హర్షించారు. చెన్నయ్య గ్రామస్తులకు ఓటర్ జాబితాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సజన్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ షహరాజ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు, కనతల నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వెంకటరమణ

టీయుడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, శ్యామ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఐజేయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ ని నియమించడం పట్ల భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా కమిటీ పక్షాన అభినందనలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్,సామంతుల శ్యామ్ మాట్లాడారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వత్తిలో అనేక సేవలు అందించాలరని అన్నారు. రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్‌లకు కతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సాధించే విషయంలో బాధ్యతాయుతంగా పనిచేస్తారని తెలిపారు. వారి వెంట ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏటా వీరభద్రస్వామి, కోశాధికారి చింతల కుమార్ యాదవ్, ఐజేయు అనుబంధం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు సాంబయ్య, రమేష్ జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ : జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విశిష్ట సేవలందిస్తున్న వయోవద్ధులు, సంస్థలకు అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర వయోవద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు ప్రకటనలో తెలిపారు. వయో వద్ధుల సంక్షేమం కొరకు ఏదేని సంస్థలో పనిచేసిన వారు, వారి అర్హతలని బట్టి వయోవద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారు సెప్టెంబర్ 25 వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఊఊఊ.ఎంంష్.వశ్రీఖఅస్రుఋఖ.స్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారమ్ పొందొచ్చన్నారు. వివరాలకు 9652311804లో సంప్రదించాలని తెలిపారు

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన మహంకాళి వెంకటమ్మ మృతి చెందారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, మాజీ సర్పంచ్ వి.జ్ఞానేశ్వర చారి, మాజీ మండల కోప్షన్ ఎండీ. ముజీబుద్దీన్, రైతు కోఆర్డినేటర్ బి.కష్ణారెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్ల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ తొర్రూర్ మండలశాఖ డిమాండ్ చేసింది. ఉపాధ్యాయ సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదులో భాగంగా శుక్రవారం తొర్రూరు, పత్తేపురం, మాటేడు, చర్లపాలెం, చీకటయపాలెం, హరిపిరాల, పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని ,సర్వీస్ రూల్స్ ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్ధన్ , కొలుపుల శ్రీనివాస్ ,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి , సంపత్, సబిహాభాను, జ్యోతి, యాకన్న, బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక పిజి హెచ్ఎం ధరావత్ సారయ్య మాట్లాడుతూ... బదిలీలలో భాగంగా మా పాఠశాలలో తమ అమూల్యమైన సేవలందించడానికి వస్తున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజి హెచ్ఎం తోలెం దేవదాసు, ఎస్ఓ చుంచ కొమ్మాలు, ఉపాధ్యాయులు ఈసం సురేందర్‌రావు, పెనక ప్రభాకర్, వాసం వీరస్వామి, సిద్ధబోయిన వెంకన్న, మేడ ప్రవీణ్, చుంచ రమేష్ పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

నవతెలంగాణ- కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలోని ఎంపీపీఎస్, ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 40మంది విద్యార్థులకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్య దర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందజేశారు. హెచ్ఎం రాజన్న, పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నట్ల శ్రీనివాస్ భూలోక రెడ్డి, మేడి ఉపేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిషాల ఆదర్శ పాఠశాలలో గంటల ప్రాతిపదికన ఆంగ్లమాధ్యమంలో బోధించుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్ తెలిపారు.పిజిటి లో రసాయన శాస్త్రం,రాజనీతి శాస్త్రం,ఆంగ్లం, టిజిటి లో తెలుగు ఖాళీలు ఉన్నాయని పిజిటి బోధించుటకు పిజి బి ఈ డి,టిజిటి బోధించుటకు బి ఈ డి టెట్ అర్హత కలిగి ఉండాలని ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 23 న ఉదయం 10:00 గంటల లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని అదే రోజున జరిగే డెమో క్లాస్ కు ఒరిజినల్ సర్టిఫికేట్ తో హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఈనెల 22న మహాయాగం

నవతెలంగాణ-గణపురం

ఈనెల 22న గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి దేవాలయంలో సుదర్శన మహాయోగం నిర్వహించ నున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం మవుతుందని ఆలయ అర్చకులు గోవర్ధన దుర్వాస చార్యులు, వేద పండితులు, గోవర్ధన వేణుగోపాలచార్యులు, గోవర్ధన శ్రీనివాసచార్యులు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పరాంకుశం శేషాచార్యులు, కష్ణమాచార్యులు, పరాశరం వెంకట రత్నమాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

గో సంరక్షణకు ముందుకు రావాలి

నవతెలంగాణ-గణపురం

గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గోవుల సంతతిని రక్షించుకోవాలని భూపాలపల్లి సాయి రత్న హాస్పిటల్స్ నిర్వహకురాలు డాక్టర్ స్నిగ్ధ బొమ్మసాని అన్నారు. శుక్రవారం ఆమె కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన డాక్టర్ స్నిగ్ధకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధం

- పల్లె సమరానికి సమాయత్తమవుతున్న అధికార గణం
- ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల
- బ్యాలెట్ బాక్సులు సమకూర్చుకునే పనిలో సిబ్బంది

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామ పంచాయతీలకు 8 నెలలుగా సర్పంచ్ లు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో అవి కొనసాగుతున్నాయి. ఇప్పటికే శాస నసభ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాయి.ఇప్పుడు పంచాయతీల వంతు వచ్చింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే పనిలో రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. కులగణన తర్వాత ఎన్నికలు ఉంటాయనే ఊహాగానాలు వస్తున్నాయి. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చినా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో అధికార యంత్రాంగం ఎన్నికల పనుల్లో నిమగ్నమైంది.



బ్యాలెట్ బాక్సులు సిద్ధం..

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగా ఈవీఎం విధానం కాకుండా పంచాయతీ ఎన్నికలు బ్యాలెట్ ఓటింగ్ విధానం ద్వారా నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రధానంగా బ్యాలెట్ బాక్సులు సమకూర్చుకునే పనిలో ఉన్నారు. గత ఎన్నికల వివరాల ప్రకారం మండలంలో 126 వార్డులు ఉండగా, వార్డుల సంఖ్య స్థానికంగా పెరిగిన ఓటు బ్యాంకుపై ఆధారపడి ఉంటుంది. కొత్త వార్డుల ఏర్పాటు విషయం పక్కన పెడితే ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం అదనంగా 20 శాతం బ్యాలెట్ బాక్సులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. గతంలో మాదిరిగానే ఈసారి మండల వ్యాప్తంగా విభజించి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొత్తం 15 గ్రామ పంచాయతీల్లో స్థానిక పరిస్థితులు, శాంతి భద్రతలు, ఎన్నికల సిబ్బంది. అధికారుల పర్యవేక్షణ ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటారు.

ఓటరు జాబితా సిద్ధం...

సెప్టెంబర్ 6న ఫొటోలతో కూడిన ఓటరు జాబితాలు సిద్ధం చేశారు. 19న మండల స్థాయి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.జాబితాలపై అభిప్రాయాలు స్వీకరించారు.7 నుంచి 13వ తేదీ వరకు పంచాయతీ నిబంధనల ప్రకారం అభ్యంతరాలు, ఓటర్ల సర్దుబాటు, తప్పులు సరిచేశారు. 20న డిస్పోజల్ ఆఫ్ అభ్యంతరాలు డీపీఓకు అందజేశారు. 21వ తేదీన పంచాయతీల వారీగా ఓటర్ల ఫొటోలతో కూడిన తుది జాబితాను ఉంచాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు....

పంచాయతీ అధికారులు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీల్లోని వార్డుల వారీగా జాబితా తయారు చేసేందుకు కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. మేజర్ పంచాయతీ అయితే వార్డుకు 625 ఓట్లు కేటాయించనున్నారు. పంచాయతీ పరిధిలోని ఓటర్లను ప్రతి వార్డుకు సమానంగా విభజించనున్నారు. జాబితా రూపకల్పనపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.

కుటుంబసభ్యులంతా ఒకే బూత్ లో....

మండల ఎంపిడిఓ శ్యాంసుందర్

ఓటరు జాబితాలో ఒక కుటుంబానికి చెందిన వారందరిని ఒకే బూత్లో వచ్చే విధంగా సిద్ధం చేస్తున్నాం. ఇందుకోసం పంబాయతీ కార్యదర్శులు, గ్రామానికి చెందిన బీఎల్‌ఎలు గ్రామంలో ఓటర్ల వివరాలు సేకరించి సరిచేస్తున్నారు.

వాసవి క్లబ్ సేవలు విస్తరించాలి

క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్రన్

నవతెలంగాణ-తొర్రూరు

వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్ రవిచంద్రన్ అన్నారు. శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో పట్టణ శివారు బీసీ తండా వద్ద రూ.1లక్ష20వేలతో నిర్మించిన బస్సు షెల్టర్‌ను ప్రారంభించారు. పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్‌లు నోటు పుస్తకాలు, అవుతాపురం పాఠశాలలో 150 మంది విద్యార్థులకు రూ.75 వేల విలువైన విద్యాసామగ్రి అందజేశారు. సాయి మల్టీ హాస్పిటల్, యతి రాజారావు మారక చిల్డ్రన్స్ పార్క్, ఎస్సీ కాలనీ పాఠశాలలో 10 సిమెంట్ బెంచీలు వితరణ చేపట్టారు బీసీ తండాలో 20 మంది పేద మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. మొత్తం రూ.2,50,000 విలువగల సేవా కార్యక్రమాలు చేపడం జరిగిందన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యా కమిటీ పని చేస్తుందని అన్నారు. మొదటిసారి తొర్రూర్‌కు వచ్చిన సందర్భంగా క్లబ్స్ ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు.



ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ గంప సాంబమూర్తి, డిస్టిక్ ప్రధాన కార్యదర్శి వడియాల నూతన్ కుమార్, కోశాధికారి నాగభూషణం, జి సత్యనారాయణ, వి కిషోర్, రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్, జోన్ చైర్మన్ మంచినీళ్ల నవీన్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోపారపురామా ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ : డీఈఓ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ 2024 విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపయోగించిన ఏదైనా వస్తువుల నుండి ఆకర్షణీయమైన కళగా మార్చుట అనే థీమ్‌తో జిల్లా స్థాయిలో నిర్వహిస్తామని, ఉత్తమ ప్రదర్శనలకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రతి పాఠశాల నుండి వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో మీరు తయారు చేసిన ఎగ్జిబిట్‌తో పాటు ఇద్దరు విద్యార్థులు, ఒక గైడ్ టీచర్ పాల్గొనవచ్చన్నారు. విజేతలు, పాల్గొనేవారికి ప్రయాణ ఖర్చులు, ఉచిత భోజనం ధవపత్రాలు అందిస్తామని తెలిపారు. జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు సైన్స్ టీచర్ లకు మండల, కాంప్లెక్స్, పాఠశాల నుండి అన్ని ప్రాథమికొన్నత,ఉన్నత, కేజీబీవీ మోడల్, ఎంజెపి, ఏహెచ్ఎస్, యూఆర్ఎస్, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ప్రైవేటు పాఠశాలాలను ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి స్వామి 8555045517 లో సంప్రదించాలని సూచించారు.

కార్మికుల ఇన్సూరెన్స్ ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వద్దు

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రవి

నవతెలంగాణ-తొర్రూరు

భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం నుంచి అందుతున్న వివిధ రకాల ఇన్సూరెన్స్ పథకాలన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పటానికి చేస్తున్న కుట్రలను కార్మిక వర్గం పోరాటాల ద్వారా అడ్డుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొరూరులో భవన నిర్మాణ కార్మికులతో ప్రచారం చేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. కార్మికులకు సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పితే అనేక అక్రమాలకు, అవకతవకలకు అవకాశం ఇచ్చినట్టుగా అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ బాధ్యత నుండి తప్పుకొని ఔట్సోర్సింగ్ ఏజెన్సీలకు ఇన్సూరెన్స్ పథకాన్ని టెండర్ వేయడం మానుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఎల్ఐసి కి



ఇవ్వటం ద్వారా కొంత భద్రత భరోసా ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు బాలు, సురేష్, యాకయ్య, సంపత్, దేవ, సుందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తగిన చర్యలు తీసుకుంటున్నాం

డీఎంహెచ్ఓ సీహెచ్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలోని విద్యార్థుల విద్యార్థులు, ఇతరుల మానసిక పరిస్థితులపై తగిన చర్యలు తీసుకుంటున్నామని డీఎం హెచ్ఓ సీహెచ్ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో జరిగిన సంఘటన దష్ట్యా విద్యార్థులు, ఇతరులు, మానసిక ఒత్తిడిలో ఉన్న, పరీక్షలలో ఫెయిల్ అయిన తాగుడు మాన లేకపోతున్న ఇతర మానసిక సమస్యలతో బాధపడుతున్న తీవ్రమైన ఒత్తిడికి ఎదుర్కొంటున్న విషాదకరంగా కొందరు ఆత్మహత్య చర్యలకు పాలు పడుతున్నారని తెలిపారు. వీటి పరిష్కారానికి ప్రభుత్వాలు టెలి మానస్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులతో పాటు మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రతి ఒక్కరికి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. హెల్ప్ లైన్ నంబరు 14416 లేదా 18008914416లో సంప్రదించి సేవలు పొందొచ్చని అన్నారు.

గోదావరి తీర ప్రాంతాన్ని సీఐ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్



గోదావరి తీర ప్రాంతాన్ని పలిమెల ఎస్ఐ తామస్ రెడ్డితో కలిసి మహదేవ్ పూర్ సీఐ రాం చందర్‌రావు శుక్రవారం సందర్శించారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది చేస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా గోదావరి తీరప్రాంత గ్రామాలు మరియు మావోయిస్టులు దాటే వీలుందన్నారు. సర్వాయి యిపేట, దమ్మూరు,బూరుగు గూడెం, నీలం పల్లి, బండారి గూడెం, ముకునూర్ వంటి గ్రామాలను ఆనుకొని ఉన్న ఫెర్రీ పాయింట్లను తనిఖీ చేసి ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో జాగ్రత్త గా ఉండాలని సూచించారు. అలాగే చేపలు పట్టే వారు, పడవలు నడిపే వారితో మాట్లాడి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు పార్టీ ప్రభావిత ప్రాంతం కావడం తో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. మహదేవ్‌పూర్ సీఐ రాం చందర్ రావు, సివిల్ టిఎస్ఎస్‌పి పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కారించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గార్ల

మండలంలో ప్రధానంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దష్టి సారించి, సమస్యలను పరిష్కరించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. మండలంలోని పలు సమస్యలపై శుక్రవారం హైదరాబాదులోని పలు శాఖల ప్రభుత్వ ఉన్నాతాధికారులకు వినతిపత్రాలు అందించారు. మండల కేంద్రంలోని సిహెచ్‌సి ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించాలని కోరుతూ కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టియానో జెడ్ చొంగు కు, ఇంధన శాఖ, తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, ఐఎఎస్ అధికారి డి రోనాల్డ్ రోజ్ ను వారి కార్యాలయంలో కలిసి మండల పరిధిలోని సత్యనారాయణపురం లో గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించి ప్రారంభానికి నోచుకోని విద్యుత్ సబ్ స్టేషన్ సేవలను పునరుద్ధించాలని కోరారు. స్పందించిన ఉన్నాతాధికారులు సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయనవెంట సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

61 సంవత్సరాల వీఆర్‌ఏ వారసులకు తక్షణమే ఉద్యాగాలు కల్పించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

61 సంవత్సరాల వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని వీఆర్ఏ వారసుల జిల్లా అధ్యక్షుడు చెన్నపురి హరీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుశుక్రవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో హరీష్ మాట్లాడారు... తెలంగాణ రాష్ట్రములో మొత్తం 20555 మంది వీఆర్ఏలలో 81,85 జీవో ప్రకారంగా 16758 మంది వీఆర్ఏ లను రెగ్యులర్ చేసి ఉద్యాగాలు కల్పించారని మిగిలిన 61 సంవత్సరాలు దాటినా 3797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 81,85 జీవో విడుదల చేసి సంవత్సరా కాలం గడిచిన నేటికీ 61 సంవత్సరం దాటినా వీఆర్ఏ వారసులకు ఉద్యాగాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర 61 సం,, వారసుల రాష్ట్ర నాయకుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ చెన్నపురి హరీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు లేనిపక్షంలో 61 సంవత్సరాల వీఆర్ఏ వారసుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నేడు తుడుందెబ్బ రాష్ట్ర బంద్

నవతెలంగాణ-కొత్తగూడ

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం లో ఆదివాసీ మహిళా మెస్రం నీలా బాయి పై ముస్లిం వ్యక్తి ముగ్దమ్ ఆటో డ్రైవర్ లైంగిక అఘాయిత్యాన్ని ఖండిస్తూ నేడు తుడుం దెబ్బ రాష్ట్ర బంద్‌కు పిలుపు నిచ్చినట్టు తుడుందెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపు నిచ్చారు. బంద్ విజయవంతం కోసం ప్రజలందరూ సంహరించాలని కోరారు. ఆయన వెంట ఈక విజయకుమార్,ఆలెం జంపయ్య, వజ్జ జేయందర్, శిడం రమేష్ పుల్సాం మునేష్,బూరక పవన్,వాసం రవి ఉన్నారు.

సాయిచంద్ కు ఘనంగా నివాళి

నవతెలంగాణ- ఇనుగుర్తి

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయిచంద్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మాల మహానాడు సంఘం అధ్యక్షుడు నాగెల్లి సుధీర్ బాబు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాయిచంద్ దళిత బిడ్డగా పుట్టి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా పిలిచారని అన్నారు. మాల మహానాడు సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పాత ఇనుము సేకరణ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలో పాత ఇనుము సేకరణ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని శుక్రవారం జరిగిన ఎన్నికలకు బాణాల రాజన్న హాజరయ్యారు. ఈ సంఘానికి గౌరవ అధ్యక్షులు బాణాల రాజన్న, అధ్యక్షులు వాడపల్లి చిన్నోడు ,కార్యదర్శి పెంద్ర రాము, కోశాధికారి గుమ్మడిల్లి గణేష్, ఉపాధ్యక్షులు గుమ్మ డిల్లి ఉపేందర్, సహాయ కార్యదర్శులు పెంద్ర రవి, పెంద్ర శాంతయ్య, కోట శ్రీరాములు, జల్లి బక్కయ్య, పెంద్ర సమ్మయ్య, పెంద్ర నాగేష్, తదితరులు ఉన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ -మరిపెడ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విద్యను అభ్యసించాలని జడ్పీపిఎస్ ఎల్లంపేట పూర్వ విద్యార్థులు లింగంపల్లి దయానంద్, కొండ రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం జడ్పీహెచ్ఎస్ ఎల్లంపేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇదే పాఠశాలలో చదివి స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కొండం రమేష్ బాబు, పాఠశాల పూర్వ విద్యార్థి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్‌తో కలిసి వారు మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థి కొండం రమేష్ బాబు మాట్లాడారు. 10 జీపిఏ పదవ తరగతిలో సాధించిన వారందరికి రూ.5116 బహుమతిగా అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించాలి : టిపిటిఎఫ్

నవతెలంగాణ-తొర్రూరు

టిపిటిఎఫ్ తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదులో భాగంగా శుక్రవారం తొర్రూరు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్ధన్, కొలుపుల శ్రీనివాస్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, సంపత్, సబిహాభాను, జ్యోతి, యాకన్న, బాలు, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

మహాదేవపూర్ నివాసి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో బీజేపీ మండల నాయకుడు మంథని రాజేందర్ గుండె పోటుతో మృతిచెందాడు. కాగా మహాదేవపూర్ గ్రామ నివాసి ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటున్న ఠాకూర్ మహేందర్ సింగ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 75 వేల వారి స్నేహితుల సహకారంతో అందజేశారు. ఆయనవెంట అయిలి సాంబమూర్తి, తడకల శ్రీనివాస్, కొంతం సంపత్, అభిషేక్, శ్రావణ్ కుమార్, సంతు పాల్గొన్నారు

ఉచిత నివాసంపై విచారణ చేయాలి :ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రిలోని ఉద్యోగులు, ఇతరులు అక్రమంగా క్వాటర్స్‌లో తిష్ట వేసి కొన్ని సంవత్సరాలుగా ఉచితంగా వాడు కుంటూ అధికారులను పక్కదో పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి సురేష్ ప్రకటనలో కోరారు. నిరుపయోగంగా ఉన్న క్వాటర్స్ లో సిబ్బంది తిష్ట వేసి ప్రభుత్వానికి గహ నివాస బిల్లు చెల్లించట్లేదని ఆరోపించారు. ఉన్నత అధికారులు స్పందించి వారితోపాటు సహకరిస్తున్న సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.